స్థాపితము 1925 రిజిస్టర్ నెం ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 133 : : హైదరాబాద్, మంగళవారము 23 - 5 - 1961 : : 4 పేజీలు 7 నయాపైసలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో కేంద్ర ఇరిగేషన్ మంత్రి చర్చలు

విజయవాడ, మే 22: శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులనుగురించి కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రితో యీనెలాఖరు ప్రాంతంలో చర్చలు జరుపుతారని ప్రధాని శ్రీ నెహ్రూ డా॥ అచ్చమాంబ (ఎం.పి.)కు వ్రాసిన ఒక లేఖలో తెలియజేశారు. ఈ ప్రాజెక్టుల సాంకేతిక వివరాలు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కేంద్ర జల విద్యుత్కమిషన్ ప్లానింగ్ కమిషన్ల పరిశీలనలో ఉన్నట్లు కూడా శ్రీ నెహ్రూ తెలియజేశారు.

త్వరలో నెహ్రూ-కెన్నెడీ సమావేశం

వాషింగ్టన్, మే 22

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ త్వరలోనే భారత ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకోగలడని ఈవేళ వాషింగ్టన్ లోని భారతరాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా వెల్లడించారు. ఈ సమావేశం వాషింగ్టన్‌లో జరుగుతుందో లేక న్యూఢిల్లీలోనే జరుగుతుందో తెలియరాలేదు

ఆజాద్‌కాశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రదేశ'మని ఖుర్షీద్‌ప్రకటన

కాశ్మీర్ విముక్తికి సాయుధులదాడి ప్రారంభం కాగలదని వివరణ

ఇంటింటా స్వంత గ్రంథాలయ ప్రణాళిక ప్రథమ వార్షికోత్సవసందర్భంగా నికింద్రాబాద్ మహబూబ్ కళాశాల హైస్కూలు ఆవరణలో ఈనెల 21వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షతన కవిసమ్మేళనం జరిగింది.

ఇతరదేశాలతో పాకిస్తాన్ చేసుకొన్న ఒప్పందాలను మన్నింపబోమనిస్పష్టీకరణ

సింధునదీజలాల సమస్యపై మడతపేచీ వ్యవహారానికి దిగేసూచన

కరాచీ, మే 22

పాకిస్థాన్ ప్రభుత్వం యితరదేశాలతో చేసుకున్న సైనిక ఒప్పందాలకుగాని భారతదేశంతో కుదుర్చుకున్న సింధునదీజలాల ఒప్పందానికిగాని "ఆజాద్ కాశ్మీర్" కట్టుబడి ఉండదనీ తమ ప్రభుత్వం స్వతంత్ర ప్రభుత్వమనీ నేడు విలేఖరులగోష్ఠిలో ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు కె. హెచ్. ఖుర్షీద్ ప్రకటించాడు. ఆజాదు కాశ్మీర్ దళాలుగాని, ప్రాంతంగానీ, సీటో, సెంటో సమాఖ్యల ఉపయోగంకి దికి రాజాలవని ఆతడన్నాడు.

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వానికి పాకిస్తాన్ ప్రభుత్వానికిగల సంబంధం 1949 ఆగస్టు 18న, 1949 జనవరి 5న ఐక్యరాజ్యసమితి కావించిన తీర్మానాలకు సంబంధించినంత వరకే నని ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య తర్వాత జరిగిన యుద్ధవిరమణ ఒప్పందం కూడా వర్తింపస్తుందనీ ఖుర్షీద్ పేర్కొంటూ ఈ తీర్మానాల ప్రకారం సైనిక దళాల ఉపసంహరణ, యుద్ధవిరమణ, ప్లెబిసైటు అన్నికలనీ ఒకే అంశంగా పరిగణించ బడాలిగాని వేర్వేరు విషయాలుగా భావించరాదన్నాడు.

1947 అక్టోబరు4న ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి స్వతంత్రంగానే వ్యవహరిస్తున్నదని ఆతడు క్లెయిం చేశాడు.

యావత్తు జమ్ము-కాశ్మీర్ రాష్ట్రపు స్వతంత్ర ప్రభుత్వంగా తాము వ్యవహరించామని ఖుర్షీద్ అన్నాడు. ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం స్వతంత్ర ప్రభుత్వమని ప్రకటించకుండా ఇంతవరకూ ఆగడానికి కారణం సమితి తీర్మానాలనీ, యిప్పుడాతీర్మానాలు, కేవలం పనికిరాని కాగితాలవలె అయినందున ఇప్పుడు ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ స్వతంత్ర ప్రతిపత్తిని ఎవ్వరూ నిరోధించ లేరని ఖుర్షీద్ ప్రకటించాడు పైగా ఇదేమీ అసహజం కాదన్నాడు.

విముక్తి ఉద్యమం ప్రారంభించి 2 లక్షల మంది నిరాయుధ ముస్లింలను కాశ్మీర్‌కు పంపే ఉద్యమం మాత్రమేనని ప్రశ్నించగా యిది చాల స్వల్పంగా చెప్పడం జరిగిందనీ నిరాయుధులు కాదు, సాయుధులే ఉద్యమంగా పోవడానికి సిద్ధంగా ఉన్నారనీ అన్నాడు.

1958లో జరిగినట్లు శాంతి యుత ఉద్యమం యీ నాడు లాభం లేదనీ లక్ష్యసిద్ధికి బలితెగరించ వలసిందేనని ఖుర్షీద్ అన్నాడు కూడా.

జులైలో ఎన్నికల అనంతరం ఏర్పడే నూతన ప్రభుత్వం భవిష్యత్కార్యక్రమాన్ని నిర్ణయిస్తుందని ఆతడు ఒక ప్రశ్నకు జవాబిచ్చాడు. అధ్యక్షుడుగా ఎవరువచ్చి నప్పటికీ కాశ్మీర్‌పై సాయుధచర్య జరపాలన్న, ప్రజావాంఛను నిరోధించలేడన్నాడు. (అధ్యక్షుడవనికి, ఖుర్షీద్ పోటీ చేస్తున్నాడు.)

ఇప్పుడు ఆజాద్ కాశ్మీర్‌కు ఆయుధాల సప్లయి పాకిస్థాన్ ఆధీనంలో ఉంది. ఇక పైపదేశంనుండైనా వారేరుగా ఆజాద్ కాశ్మీర్‌కు ఆయుధాలసప్లయి జరిగితే సరఫరావాణాలను నిరాటంకంగా జరుగనిచ్చేందుకు పాకిస్థాన్‌ను తాముకోరగలమని ఖుర్షీద్ తెలిపాడు.

1948లో బ్రిటిష్ ప్రభుత్వము, గిల్గిట్ మిషోరాజాలమధ్య జరిగిన ఒప్పందం కారణంగా గిల్గిట్‌పై పాకిస్థాన్ ఆధిపత్యం వహిస్తున్నదిగాని నిజానికి అది ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలోనిదేనని నేడు ఖుర్షీదు ప్రకటించాడు.

ఆజాద్ కాశ్మీర్ ప్రాంతములో చైనా-పాకిస్థాన్ సరిహద్దుల నిర్ధారణపై జరుగుతున్న చర్చలసందర్భంగా తమ అభిప్రాయాలు పాకిస్తాన్‌కు తెలిపామన్నాడు. అంతకన్న ఆతడు విస్తరించలేదు.

సింధునదీజలాలను మళ్లించేహక్కు ఇండియాకు లేదనీ యీవిషయం పాకిస్థాన్‌కు తెలిపామనీ కూడా ఖుర్షీద్ తెలిపాడు.

లోకసభకు ఉపఎన్నికలో స్వర్గీయ పంత్ కుమారుని ఓటమి

లక్నో, మే 22

సుల్తాన్‌పూర్ నియోజక వర్గం నుండి లోకసభకు జరిగిన ఉప ఎన్నికలో స్వర్గీయ గోవింద వల్లభపంత్ కుమారుడు శ్రీ కె.సి పంత్ ముక్కోణపు పోటీలో స్వతంత్ర అభ్యర్థి శ్రీ గణపత్ సహాయ్‌చే ఓడింప బడ్డాడు. వివరాలు ఇవి:

శ్రీ గణపత్ సహాయ్ (స్వ) 97785 ఓట్లు శ్రీ కె.సి పంత్(కాం) 96653 ఓట్లు, శ్రీ జితేంద్రకుమార్ (జన సంఘ) 28577 ఓట్లు. చెల్లని ఓట్లు 5780.

శ్రీ గోవింద మాలవీయ మృతి వల్ల ఏర్పడిన ఖాళీకి యీ ఉపఎన్నిక జరిగింది. పోలింగ్ మే 19న జరిగింది.

ఏడు మున్సిపల్ కౌన్సిళ్లలో అధ్యక్ష ఉపాధ్యక్షులుగా కాంగ్రెసు వారి విజయం

హైదరాబాద్, మే 22

తెలంగాణలో ఏడు మున్సిపల్ కౌన్సిళ్ళల్లో అధ్యక్ష, ఉపాధ్యక్ష స్థానాలను కాంగ్రెసు వారే గెలుచుకున్నట్లు యిప్పటికి అందిన వార్తలను బట్టి ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం ప్రకటించింది

మున్సిపల్ కాంగ్రెసు పార్టీల నాయకుల సమావేశం జూన్ 4న గాంధీ భవన్‌లో ఏర్పాటైంది ముఖ్యమంత్రి కూడా హాజరవుతారు.

సిద్దిపేట, నిజామాబాదు, నారాయణ పేట, కరీంనగర్, జగిత్యాల, ఆదిలాబాదు. నిర్మల్‌లలో అధ్యక్ష ఉపాధ్యక్షులుగా కాంగ్రెసు వారే ఎన్నికయ్యారు. ఖమ్మంమెట్టు మున్సిపల్ కౌన్సిలుకు ఆ రెండు స్థానాలూ కమ్యూనిస్టులు గెలుచుకున్నారట. బోధన్‌లో కాంగ్రెసు పార్టీవ్విప్ ఉల్లంఘించబడినట్లు పార్టీ నాయక, ఉపనాయకులు ఓటమికి గురి అయినట్లు తెలిసింది.

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు జరిగిన 17 మున్సిపాల్టీల్లో 15 మున్సిపాల్టీలకు అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు నేడు జరిగాయి.

ఎన్నికైన వారి వివరాలు ఇవి

సిద్దిపేట: వి. మల్లారెడ్డి (అధ్యక్షుడు), అంతయ్య (ఉపాధ్యక్షుడు).

నిజామాబాదు: కె. వి. గంగాధర్ (అధ్యక్షుడు), హరినారాయణ (ఉపాధ్యక్షుడు)

నారాయణ పేట: పి.రాజమల్లయ్య (అధ్యక్షుడు) ఉపాధ్యక్షుని పేరు తెలియరాలేదు.

కరీంనగర్: ఖాజాబషీరుద్దీన్ (అధ్యక్షుడు). శ్రీమతి ప్రేమలత ఉపాధ్యక్షురాలు).

జగిత్యాల: రామకంఠన్ (అధ్యక్షుడు), వీరేశం (ఉపాధ్యక్షుడు).

ఆదిలాబాదు: ఎం. రాములు (అధ్యక్షుడు), మసూద్ అహ్మద్, (ఉపాధ్యక్షుడు).

నిర్మల్: కె. పోశెట్టి(అధ్యక్షుడు), ఫక్రుద్దీన్ (ఉపాధ్యక్షుడు).

ఖమ్మంమెట్టు: అధ్యక్షుడుగా సి. హెచ్. లక్ష్మీనరసయ్య, ఉపాధ్యక్షుడుగా సి హెచ్. రంగాచార్ (ఇరువురూ కమ్యూనిస్టులు)ఎన్నికయ్యారు.

మెదక్ మున్సిపల్ చైర్మన్‌గా కూడా కమ్యూనిస్టుపార్టీ సభ్యురాలు శ్రీమతి మున్నమ్మ, ఉపాధ్యక్షుడుగా ఈశ్వరయ్య ఎన్నికైనారు.

బోధన్ మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా మక్కూల్, ఉపనాయకుడుగా శ్రీ కోటిరెడ్డి నిన్నటి పార్టీ సమావేశంలో ఎన్నికయ్యారు. నేడు జరిగిన మున్సిపల్ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన 25 సంవత్సరాలువరకు ఒడంబడికలో మార్పు జరుగకూడదని అప్పుడే అంగీకరింపబడిందని శ్రీ వావిలాల అన్నారు. 1995 96 నుండి 1950-51 వరకు అంచనా వేయబడిన జలాల నాధారముగా తీసుకొని 1951 ఒడంబడిక కుదుర్చుకోబడింది. ఒడంబడికలో నున్న పరతుల ప్రకారము 25 సంవత్సరాలు గడచిన పిదప మళ్ళీ నీటిని అంచనావేసి పునఃకేటాయించుటకు కేంద్ర ప్రభుత్వము ఒక సాంకేతిక సంఘాన్ని యేర్పాటు చేయాల్సియుండిందని శ్రీ గోపాలకృష్ణయ్య అన్నారు.

(వివరవరవేతి చూడుడు)

లావోస్ ప్రతిష్టంభన:

మూడు వర్గాల మధ్య అభిప్రాయ భేదాలు

ముగ్గురు అగ్రనాయకులను సమావేశ పరచడానికై తన ప్రయత్నాలు విఫలించాయని నరోదం ప్రకటన

జెనీవా, మే 22

లావోస్ లో ఐక్య ప్రభుత్వ స్థాపనకుగాను జెనీవాలో అగ్ర నాయక చర్చలకు లావోస్‌లోని మూడు భిన్న పక్షాల నాయకులనూ రావించడానికి తాను చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహనౌక్ నేడు ప్రకటించాడు.

ప్రస్తుతం తాము జెనీవాలో సమావేశం కావడానికి ఇష్టపడడంలేదని లావోస్ దక్షిణపక్ష ప్రభుత్వ ప్రధాని ప్రిన్స్ బోనోంనుండి, తటస్థవాదమాజీ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమావారి నాడట ప్రిన్స్ బోనోంనుండి కూడా యిదే ధోరణిలో వర్తమానం అందిందనీ కమ్యూనిస్టు అనుకూల పాథెట్ లావో నాయకుడు ప్రిన్స్ సౌవన్న ఫౌంగ్ నుండి ఇంకా జవాబు రాలేదనీ ప్రిన్స్ నరోదం అన్నాడు.

ప్రిన్స్ బోనోం, ప్రిన్స్ సౌవన్న ఫౌమాలు యీ విధంగా సర్దుబాటునకు సుముఖత చూపని పక్షంలో లావోస్ సర్వనాశనమైనట్లేనని ప్రిన్స్ నరోదం నేడు తన ప్రకటలో పేర్కొన్నాడు.

నామోన్ చర్చల్లో ప్రతిష్టంభన

లావోస్‌లోని మూడు వర్గాల ప్రతినిధులు నామోన్‌లో సమావేశమై జరుపదలుచుకున్న చర్చలు నేడు ప్రతిష్టంభనకు గురిఅయ్యాయి. గతవారం ఈ సమావేశమప్పుడు రాజకీయ సమస్యలు ప్రథమంగా చేపట్టాలని అనుకోబడినప్పటికి నేడు లావోస్ ప్రభుత్వ ప్రతినిధి వర్గం ముందుగా సంయుక్త యుద్ధ విరమణ కంట్రోలు కమిటీని ఏర్పరచాలని కోరడంతో ప్రతిష్టంభన ప్రారంభమైంది.

నామోన్ చర్చల్లో ఇంకా ప్రాతిపదిక ఏర్పడలేదు కాబట్టి ముగ్గురు నాయకుల సమావేశానికి సమయం ఏర్పడలేదని తటస్థ వాదవర్గ ప్రతినిధి అన్నాడు. ఈ మూడు వర్గాల మధ్య ఒక ఒప్పందం కుదరనిదే అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ పనిచేయగలిగే దేమీ ఉండదని కూడా కమిషన్ వర్గాలన్నాయి.

"లావోసుకు సాయపడగలసంస్థ సమితియే"

లావోస్ జాతీయసభ నేడు ఏకగ్రీవంగా ఒక తీర్మానము చేస్తూ

(నాలుగవపేజి చూడుడు)

పాతపాట మరోసారి:

'మంజూరైన ప్రాజెక్టులు నిలుపబడవు'

శ్రీ తెన్నేటి విశ్వనాథానికి కేంద్ర ఇరిగేషన్ మంత్రి హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం లేఖ

హైదరాబాద్, మే 22

"ఈవరకే మంజూరైఉన్న ప్రాజెక్టులమీది పనులు గుల్జారీలాల్ కమిషన్ నిమామకంవల్ల ఆగిపోవు" అని కేంద్ర ఇరిగేషన్ మంత్రి హాఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం శ్రీ తెన్నేటి విశ్వనాథానికి వ్రాసిన ఒక లేఖలో స్పష్టంచేశారు.

తొక్కిసలాటనుకొని కమిషన్ నియామకాన్ని రద్దుపరచాల్సిందిగా ప్రధాని నెహ్రూకు శ్రీ విశ్వనాథం పంపిన టెలిగ్రాంకు ఈలేఖ జవాబుగా పంపబడింది.

కృష్ణా గోదావరీ జలాల సంపత్తిని మదింపుజేసి ఇంకా అవసరమైన డిమాండ్ల నెలా తీర్చవచ్చునను విషయము పరిశీలించడానికే కమిషన్ నియామకం జరిగినట్లు ఇబ్రాహిం తెలియజేశారు. మంజూరైన ప్రాజెక్టులపై పనులు అనుకున్నట్లే సాగిపోగలవని ఆయన వ్రాశారు

శ్రీ తెన్నేటివిశ్వనాథం యీసారి ఢిల్లీ వచ్చినప్పుడు తనతో కమిషన్ విషయమై చర్చలు జరుపవచ్చునని కూడా యీలేఖలో హాఫీజ్‌మహ్మద్ ఇబ్రాహిం సూచించారు.

శ్రీ విశ్వనాథం నేడొక ప్రకటన చేస్తూ నదీజలాల సంపత్తిని మదింపు చేయడానికి ఇతరవిధానాలు అనుసరణీయమై ఉండగా లోకసభలో ప్రకటనద్వారా కమిషన్ నియామకాన్ని వెల్లడించాల్సిన అవసరమేమీ లేదని పునరుద్ఘాటించారు. 25 సంవత్సరాల తర్వాత పరిశీలించాల్సిన అంశాన్ని యిప్పుడే పరిశీలనకుపెట్టడంతో 1951 ఒప్పందం భంగపరుపబడినట్లేనని యిది ఆందోళనకు దారితీయగలదని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్రం గుల్జారీలాల్ కమిషన్‌ను ఉపసంహరించుకోవచ్చునని ఆయన అన్నారు.

బస్సు గుంటలోపడి 21 మంది మృతి

మరో 46 గురికి గాయాలు

మాడ్రిడ్, మే 22

ఇచటికిసమీపానయున్న ఒక పవిత్ర దేవాలయానికి 72 గురు యాత్రికులనుతీసుకవెళ్ళుచున్న బస్సు రోడ్డు తప్పి ప్రక్కనున్న గుంటలో పడుటవల్ల 21 మంది చనిపోయారని 46 గురు గాయపడ్డారని నిన్న సిఫ్రా వార్తా సంస్థద్వారా తెలిసింది.

చనిపోయినవారి, గాయపడినవారి పేర్లను బట్టి వారు స్పానిష్ వారనితెలియుచున్నది.

సెనిల్లికి 9 మైళ్ళ దూరాన సాన్‌లూకార్-లా-మేయర్ సమీపాన యీ దుస్సంఘటన సంభవించింది.

తెలుగురానిసిబ్బందికి బోధనా తరగతులు

ఒకయేడాదిపాటు నిర్వహణ: ప్రతిభచూపిన వారికి బహుమతుల ద్వారా ప్రోత్సాహం

హైదరాబాద్, మే 22

ప్రభుత్వ పాలనా వ్యవహారాలు క్రమేపీ తెలుగు భాషలో జరపాలన్న ప్రభుత్వ విధానందృష్ట్యా, తెలంగాణా 9 జిల్లాలలోని తెలుగురానిఉద్యోగులు తెలుగు నేర్చుకోవడం అవసరమయింది. ఇప్పుడు ఉద్యోగంలో వున్న తెలుగురాని ప్రభుత్వోద్యోగులందరూ 15-11-1960 తేదీ మొదలుకుని మూడేండ్లలోగా తెలుగు భాషలో ఒక పరీక్షలో ఉత్తీర్ణం కావాలని ఉత్తర్వులు జారీచేయబడ్డాయి. తెలుగురాని ప్రభుత్వోద్యోగులకు తెలుగు నేర్పడానికి ఉచితంగా తరగతులను యేర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ప్రథమంలో తక్షణం తెలంగాణా జిల్లాలలో తాలూకా ముఖ్యకార్యాలయ స్థానాలలో తెలుగు శిక్షణా తరగతులు నడపడానికి ఆదేశాలు ఇచ్చారు. హైదరాబాద్ నగరంలోనూ సచివాలయంలో కూడా తెలుగురాని వారికి అటువంటి తరగతులను నిర్వహించే విషయంలోకూడా ఉత్తర్వులు త్వరలోనే విడిగా వెలువడ నున్నాయి.

హైదరాబాద్ నగరంతప్ప తెలంగాణా అన్ని జిల్లాలలోని తాలూకా కార్యాలయ స్థలాల్లో 81 కేంద్రాలు నడుపబడుతవి. తెలుగురాని వారి సంఖ్య పదికంటె తక్కువ వున్నచోట తరగతులు తెరువటంఅంటూ వుండదు ప్రతి తరగతి స్థానిక పాఠశాలలోగాని లేదా జిల్లా విద్యాశాఖాధికారి, తానిల్లాదు నిర్ణయించిన అనువయిన స్థలంలోగాని యేర్పాటు జేయబడుతవి. శిక్షణకు గడువు వేసవి కాలం సెలవులు, 1961 మే మొదలుకుని ఒక సంవత్సరం. రోజు విడిచిరోజు సాయంత్రం 4-30 గం లకు మొదలై మొత్తం వారానికి 3 గంటలు తరగతులు వుంటాయి. ఒక్కొక్క తరగతిలో 40 మంది శిక్షితులు వుంటారు ఏ కేంద్రంలోనయినా ఆ సంఖ్య పెరిగితే రెండు మూడు జట్లుగా నిర్వహించడంజరుగుతుంది

ఏ తరగతి శాతరగతి అభ్యర్థులను వంపిణీ చేయడం తాలూకా శాసిల్దారుతో సంప్రదించి జిల్లా విద్యాశాఖాధికారి చూసుకుంటారు.

శిక్షణా కోర్సు ఆఖరున విద్యాశాఖ డైరెక్టర్ ఒక పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణులయిన వారికి సర్టిఫికెటు ఇస్తారు ప్రథమ ప్రయత్నంలోనే 60 శాతం మార్కులకు పైగా తెచ్చుకున్న శిక్షితులకి రూ. 100ల బహుమతి ఇస్తారు. ఆ తరువాత క్రమంలో ప్రతిభ చెల్లడించిన ముగ్గురికి రూ 50ల చొప్పున బహుమతులు లభిస్తాయి. ప్రతిభ క్రమాన్నిబట్టి ప్రథమ బహుమతి ఒకటి, 3 ఇతర బహుమతులు ఒక్కొక్క జిల్లాకు మొత్తం నాలుగు కేటాయించ బడుతవి.

భారత ప్రభుత్వము మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తించబడిన డిప్లమాలు మరియు డిగ్రీ ఎ. ఎం. ఐ. ఇ. (1)

నూతన సెషన్‌కొరకు ప్రవేశము

(ఎ) గవర్నమెంట్, సివిల్ ఎలక్ట్రికల్, మెకానికల్, ఆటోమొబైల్ అండ్ రేడియో ఎల్.సి.ఇ., ఎల్.ఇ.ఇ, ఎల్ ఎం.ఇ., ఎల్.ఎ.ఇ. ఇంజనీరింగ్ డిప్లమాలు. (బి) శ్రీ జె.జె. స్కూల్, బాంబేయొక్క ఆర్టిటెక్టు డిప్లమా. (సి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, డ్రాఫ్స్‌మన్ అండ్ సర్వేయర్ కోర్సులు. (డి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంట్రెన్స్ సూపర్‌వైజర్ కోర్సు మరియు సిటీ అండ్ గిల్డు, లండన్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ డిప్లమాలు (ఇ) భారత ప్రభుత్వ మైన్ సర్వేయర్ డిప్లమా కోర్సు. మరియు డిగ్రీ: ఎ.ఎం.ఐ.ఇ. (1) సివిల్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ సెక్షన్ ఎ అండ్ బి.

నూతన అభ్యర్థులకు ఇన్‌స్టిట్యూట్ నిబంధనల ప్రకారము విద్యార్థిత్వము యేర్పాటుచేయబడును.

ప్రవేశమునకుగల యోగ్యత:- ప్రభుత్వ పబ్ ఇంజనీరింగ్ సివిల్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ కోర్సు ప్రవేశమునకు మెట్రిక్- మెట్రిక్ కానివారికికూడా ప్రవేశముగలదు. వ్యక్తిగతముగా లేక పోస్టల్ ద్వారా శిక్షణ పొందవచ్చును. మెకానికల్, ఎలక్ట్రిక్, సివిల్ వర్కుషాప్ ప్రయోగములకు మంచి యేర్పాట్లుగలవు పుస్తకములు ఉచితము. ఉద్యోగస్తులకు రాత్రి తరగతులు ప్రాస్పెక్టస్‌కు 58 న. పై.

ఢిల్లీ ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్

హైదరాబాద్:- అఫ్జల్‌గంజ్‌రోడ్, గోల్‌బంగ్లా ఎదుట.

సికిందరాబాద్:- మార్వాడీ హిందీవిద్యాలయం, ప్యారడైజ్‌వద్ద

కర్నూలు:- ఉస్మానియా కాలేజీ యెదుట.

హెడ్డాఫీసు: W E A Karol Bagh. New Delhi-5

శ్రీశైలం,పోచంపాడ్ పనులు

కొనసాగించుటకు ప్రభుత్వం త్వరగా కేంద్రానుమతిని కోరాలని శ్రీ వావిలాల సూచన

హైదరాబాదు, మే 22

1951 అంతర్ రాష్ట్ర సమావేశమునకు సమర్పింపబడిన వివరాల ప్రామాణికత్వముపై శ్రీ గుల్జారీ చేసిన ప్రకటనను దృష్టిలో నుంచుకొని రాష్ట్రప్రభుత్వం శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టుల పనిని కొనసాగించుటకు శీఘ్రంగా అనుమతికై కేంద్రానికి వ్రాయాలని నేడిచట శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ. అన్నారు

కృష్ణా గోదావరీ నదులలో ప్రవహించుజలాలవిషయమై 1951అంతర్ రాష్ట్రీయ సమావేశానికి సమర్పించబడిన వివరాలు సరియైనవని కావని నమ్ముటకు ఆధారాలేవీ లేవని శ్రీ గుల్జారీ చెల్లడించారు. గుల్జారీ అభిప్రాయ ప్రకారము 1951 ఒడంబడికను మార్చగూడదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తీసుకొన్న నిర్ణయము న్యాయమని తేలింది.

మహారాష్ట్ర, మైసూర్ ప్రభుత్వాలు రాజకీయంగానో యితరత్రానో ఒత్తిడి చేసినందున గోదావరీ, కృష్ణా కమిషన్‌ను యేర్పాటు చేసినందుకు శ్రీ వావిలాల కేంద్రాన్ని విమర్శించారు. కమిషన్‌ను యేర్పాటుచేసి కేంద్రం ఇంకాహెచ్చు అంతర్ రాష్ట్రీయ వివాదాలకు అవకాశము కల్పించిందని, ఎగువ సీలేరు ప్రాజెక్టు విషయములో 1959 ఒడంబడికను మార్చాలని ఒరిస్సా ప్రభుత్వము కూడ కోరడము మొదలు పెట్టిందని, యీ దశలోనైనా కేంద్రం తన తప్పును గ్రహించి యెట్టి పరిస్థితిలో కూడ 1951 ఒడంబడికలో మార్పుచేయుట జరుగదని ప్రకటించాలని శ్రీ వావిలాల కోరారు.

గత పదిసంవత్సరాలలో కృష్ణా, గోదావరీ నదుల ప్రవాహములో మార్పు జరిగియుండవచ్చునని, ఒక రాష్ట్రంలో ప్రవహించిన నీటిని మాత్రమే ఆధారముగా తీసుకొని కేటాయింపులు చేయుట పొరపాటని శ్రీ గుల్జారీ అన్నమాటలను ప్రస్తావించిన యాకూబ్‌లిని కోటిరెడ్డిని ఒక్కొక్క ఓటు తేడాతో ఓటం అధ్యక్షుడుగా శ్రీ యోగిరాజు ఉపాధ్యక్షుడుగా శ్రీ జఖ్ఖార్ ఎన్నికయ్యారు.

నిజామాబాదు జిల్లా పర్యటనకై శ్రీమతి ఇందిరాగాంధి జూలై 10న రాగలరని మావిలేఖరి వ్రాస్తున్నాడు.

వియోల

పరిమళ సుగంధ ద్రవ్యములు

మరియు

ఫుడ్ కలర్స్

ఐస్‌క్రీం సిరప్

ఎరేటెడ్ వాటర్ స్వీట్స్

మహాపురుషుల జీవితాల ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజలకు కేంద్ర రవాణా మంత్రి సలహా

న్యూఢిల్లీ, మే 22

ప్రజలు ముఖ్యంగా జాతీయ పునర్నిర్మాణపు ఈ రోజుల్లో మహారాణా ప్రతాప్ లాంటి మహామహుల జీవితాల ఆదర్శంగా తీసుకొని వారి ఉత్తమ గుణాల అలవరచుకోవాలని కేంద్ర రవాణా కమ్యూనికేషన్స్ మంత్రి డాక్టర్ పి. సుబ్బరాయన్ నిన్న తెలిపారు.

మహారాణాప్రతాప్ జయంతిసందర్భంగా ఒక బహిరంగసభలో డాక్టర్ సుబ్బరాయన్ ప్రసంగిస్తూ ఈ జయంతిని ర్యాహకులు సాంస్కృతిక వ్యాయామ విద్యా కార్యక్రమాలతైలతల రూపాయల వ్యయంతో కూడుకొన్న వధకాన్ని అమలు పరచ సంకల్పించడాన్ని ప్రశంసించారు. వివిధ క్రీడల అభివృద్ధి పరచాలని సలహా ఇచ్చారు.

ఈ సభకు కేంద్ర పరిశ్రమల మంత్రి మనుభాయి షా అధ్యక్షత వహించారు.

సాధారణ దుస్తుల్లో పాకిస్తాన్ సరిహద్దుపై అఫ్ఘాను సైనికుల దాడి

పెషావర్, మే 22

అఫ్ఘాన్ సైనిక దళ మొకటి సాధారణ దుస్తుల్లో మొన్నరాత్రి పాకిస్తాన్ సరిహద్దు పోస్టు పాహీపై దాడి జరిపారని ఇచటికి అధికారిక్యా సమాచార మందింది.

దాడి సందర్భంగా మోర్టార్, మషీన్‌గన్నులు ప్రయోగించబడినాయి. పాకిస్తాన్ పోలీస్ అఫ్ఘాన్ సైనికులను ఎదుర్కొనగా యిద్దరు మరణించారని, ఒకరు గాయపడ్డారని మిగిలినవారు పారిపోయారని తెలిసింది. సరిహద్దు సంఘర్షణలో మోర్టారును ప్రయోగించుట యిదే ప్రథమ పర్యాయం. ఘర్షణ జరిగిన చోటులో యున్న రక్తపు మరకలవల్ల యింకా కొందరు గాయపడియైనా లేక మరణించైనా యుంటారని భావించబడుచున్నది.

తెలంగాణలో ఉర్దూబోధన

ప్రభుత్వం రెండు లక్షలు మంజూరు చేయాలని అభ్యర్థన

హైదరాబాదు, మే 22

తెలంగాణ ప్రాంతములో ఉర్దూ బోధనాభాషగా గల పాఠశాలలను ఆరంభించుటకు ప్రజావిరాళాన్ని మిన హాయించాలని శ్రీయుతులు హెచ్. ఆర్. హరిశ్చంద్ర (చింతలగూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు), ఆర్. సత్యనారాయణ (తూప్రాన్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు), వెంకట నరసింహారెడ్డి (తీగల్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు), కె. సత్యనారాయణరెడ్డి (శేలాపాగర్ సర్పంచ్), ఎమ్. రంగారెడ్డి, మహమ్మద్ అబ్దుల్ కరీం యూనిస్ మహమూద్ ఒక సంయుక్త ప్రకటనలో అభ్యర్థించారు.

తెలంగాణ వివిధ ప్రాంతాలలో ఉర్దూ బోధనా భాషగాగల పాఠశాలలను తరగతులను ప్రారంభించ రాష్ట్ర ప్రభుత్వం రు. 2 లక్షలు మంజూరు చేయాలని కూడ వారభ్యర్థించారు.

"ఆంధ్రప్రదేశ్ రెండవ రాష్ట్ర భాషగా గుర్తింపబడిన ఉర్దూ తెలంగాణ ప్రాంతమున నిత్య వ్యవహారాలలో ప్రముఖ స్థానం కలిగి యున్నది. ప్రజాశ్రేయస్సుదృష్ట్యా యీ భాషను అభివృద్ధి పరచుటకు తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ఇందుకై రాష్ట్ర బడ్జెట్‌లో రు. 2 లక్షలు కేటాయించాలి" అని వారు కోరారు.

వచ్చే విద్యా సంవత్సరంలో వినియోగించుటకు వీలుగా తక్షణమే రు. 2 లక్షలు మంజూరు చేయాలని వారభిలషించారు.

అస్సాం ముఖ్యమంత్రికి గాయాలు

షిల్లాంగ్, మే 22

అస్సాం ముఖ్యమంత్రి బి. పి. చాలిహా సిల్చార్‌లోని సర్‌క్యూట్ హౌస్ మెట్ల పైనుండి పడటంవల్ల వెన్నెముకకు గాయాలు తగిలాయి.

ఈ గాయాలు మానడానికి ప్లాస్టరింగ్ అవసరం కావచ్చని కొన్నాళ్ళు వీరు చికిత్స పొందవలసి ఉంటుందని తలచబడుతున్నది.

శిఖరాగ్ర సమావేశంపై మాస్కో రేడియో వ్యాఖ్య

లండన్, మే 22

సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ యు. ఎస్. అధ్యక్షులు కెన్నడీ మధ్య సమావేశం జరుగబోతూ ఉండటం ప్రపంచ శాంతిశక్తులకు ఘనవిజయమని మాస్కో రేడియో నేడు వ్యాఖ్యానించింది.

ప్లవ సం॥ అధిక జ్యేష్ఠ శు॥ అష్టమి ఉ॥ 10-58 మఖ ఉ. 8-34 సా.గ. 5-26 మొ॥ 7-12 వరకు (శాలివాహన శకము: 2-3-1883) 23-5-1961 మంగళవారము

"విరు మంతర్నాడిం జనం బరుపడి పవనంబు బ్రహ్మ పద మొంద దంగ శాంతి నిరూఢమైన చిత్తము గను నానందంబునందు కలయుం బిదపన్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

23 మే 1961

మంగళ వారము

శిశు సంక్షేమ కార్యక్రమాలు

భారత దేశానికి భావిపౌరులు గానున్న శిశువుల పోషణ సక్రమముగా జరుగ వలసిన ఆవశ్యకత యెంత యో కలదు. ప్రస్తుతము మన దేశములో శిశుపోషణ పరిస్థితిని గమనించి నప్పుడు యీ పరిస్థితిచాల అసంతృప్తి కరముగానున్నదని వెల్లడి యగుచున్నది. దీనికి కారణము దేశంలో వ్యాపించియున్న దుర్భర దారిద్ర్యమేనని చెప్పవచ్చును. ఈ ఘోర దారిద్ర్యమే అనేక లోపాలకు కారణభూతమగుచున్నది. తమ పిల్లలకు సరియైన ఆహారము, ఆచ్ఛాదనము, విశ్రాంతి, విద్య మొదలైన కనీస అవసరాలు కావలసిన సదుపాయాలు యీయబడు చున్నవి. ఆరోగ్యము, పోషణ, విశ్రాంతి, విద్య మొదలైన కనీస అవసరాలుగా వించి పిల్లల వ్యక్తిత్వము సంపూర్ణముగా వికసింపజేయుట యీ కేంద్రాల ప్రధానఉద్దేశమైయున్నది. మనకు అందిన వివరాల ప్రకారము యీ ఉద్దేశ నిర్వహణలో యీ కేంద్రాలు ప్రశంసనీయముగా పని జేయుచున్నట్లు తెలియు చున్నది. ఇప్పటివరకుస్థాపించిన కేంద్రాలు ప్రయోగాత్మక మైనవి. ఇకముందు యీ అనుభవమును దృష్టిలో ఉంచుకొని, యీ కేంద్రాలను సువ్యవస్థితము గావించి, నూతన కేంద్రాలను స్థాపించుట జరుగగలదని తెలుసుకొనుటకు సంతోషించుచున్నాము.

మూడవ పంచవర్ష ప్రణాళికలో కేంద్రప్రభుత్వము ఈ శిశు సంక్షేమ కార్యక్రమాల కొరకు మూడు కోట్ల రూపాయలను కేటాయించినది. ఈ కేటాయింపు పట్ల కౌన్సిల్ తన సంతృప్తిని వెల్లడి జేయుచున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు గూడ శిశుసంక్షేమ కార్యక్రమాలపట్ల ప్రత్యేక శ్రద్ధను వహించగలవని ఆశించుచున్నాము. పిల్లలకు కావలసిన పుస్తకాలను వ్రాయించి ప్రకటించ వలెనని యీ కౌన్సిల్ ఒక సూచన గావించినది. కొన్ని సంవత్సరాల నుండి బాల వాఙ్మయముపట్ల మన దేశములో శ్రద్ధ చాల పెరిగినది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యీ విషయమై కావలసిన సహకారమును యిచ్చుచున్నవి. మన దేశ భాషలలో సరియైన బాల వాఙ్మయము తగినంతగా ప్రకటితము కాగలదని ఆశించుచున్నాము.

400 మంది గుజరాత్ రైతులచే నగరదర్శన

హైదరాబాదు, మే 22

గుజరాత్ రాష్ట్ర బనస్ కాంతా జిల్లాకు చెందిన రైతులు దాదాపు 400 మంది భారత దర్శన్ ప్రత్యేక రైలులో పర్యటిస్తూ నిన్న ఉదయం ఇచటికి వచ్చారు.

శ్రీ పి. ఎమ్. జోషి ఎమ్.ఎల్.ఏ. నాయకత్వంగల యీ రైతుల బృందం సాలార్ జంగ్ ప్రదర్శనశాల, తదితర దర్శనీయస్థలాలను దర్శించారు. సమాచార, పౌర సంబంధశాఖ టూరిస్టు సమాచార బ్యూరో రైతులు ముఖ్య స్థలాలను దర్శించుటలో సహాయపడింది.

కాచార్‌లో పోలీస్ కాల్పులపైవిచారణ

జరుపాలని భూపేశ్ గుప్త అభ్యర్థన

బారిపాదా, మే 22

రాజ్యసభలోని కమ్యూనిస్టు పార్టీ నాయకుడు భూపేశ్ గుప్త ఒక ప్రకటనలో ఈనెల 19 న కాచార్ లో జరిగిన పోలీస్ కాల్పులపై నిష్పాక్షికల బహిరంగ విచారణను జరిపించాలని కోరాడు.

ఈఫైరింగ్‌ను జరిపిన పోలీస్ ఉద్యోగుల వెంటనే సస్పెండ్ చేయాలని వీరు కోరారు.

పోచంపల్లిలో పెను తుఫాను

లక్ష్మణ్‌నగర్ కాలనీలో 40 ఇండ్లు నేలమట్టం

హైదరాబాదు, మే 22

నల్గొండ జిల్లా భోనగిరి తాలూకా పోచంపల్లి సమీపములోని లక్ష్మణ్‌నగర్ కాలనిమొన్న తీవ్ర నష్టానికి గురైంది.

వర్షముతో కూడిన పెనుగాలి వల్ల కాలనీలో నిర్మింపబడిన 100 ఇండ్లలో 40 నేలమట్టమయ్యాయని, మిగతా 60 కూడ మిక్కిలి నష్టపడినవని, కాలనీ పూర్తిగా నివాసయోగ్యం కాకుండా పోయిందని, కాలనీ వాసులంతా తమ గృహాలను ఖాళీచేశారని, వారు భీకావహులై యున్నారని శ్రీ వి. రామచంద్రారెడ్డి, చేనేత కార్మికుల సహకారసంఘ కార్యదర్శి శ్రీ టి. విశ్వనాథం నిన్న యిచట చెప్పారు.

లక్ష్మణ్ నగర్ కాలనీ భారత ప్రభుత్వ పథకం క్రింద రు. 4.67 లక్షల ఖర్చుతో నిర్మింపబడింది. చేనేత కార్మికులకు యీ కాలనీ గృహాలు కిరాయ కొనుగోలు పద్ధతిపై కేటాయించబడినవి. గత సంవత్సరమే నిర్మించబడిన యీ గృహాలలో ఒకటి కూడ యిపుడు నివాసయోగ్యంగా లేదు.

తుఫాను సందర్భమున 4 గురు వ్యక్తులు గాయపడ్డారు. దాదాపు రు. 2 వేల విలువగల యితర ఆస్తులు నష్టమయ్యాయి.

సహకారసంఘ రిజిస్ట్రారు, యితర అధికారులు యీ కాలనీ ప్రదేశాన్ని దర్శించి బాధితులకు అవసరమైన సహాయం లభింపచేయాలని శ్రీయుతులు రామచంద్రారెడ్డి టి. విశ్వనాథం అభ్యర్థించారు.

లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీపేర యీ లక్ష్మణ్ నగర్ కాలనీ వెలసింది. కాలనీ శంకుస్థాపన వారే జరిపియుండిరి.

వరకట్ను నిషేధచట్టానికి రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, మే 22

వరకట్ను నిషేధచట్టం 1961 రాష్ట్రపతి ఆమోద ముద్రను పొంది అమలులోకి వచ్చింది.

విద్యార్థులకు విధిగా సంస్కృతం బోధించాలి

సనాతన ధర్మ సమ్మేళనం సలహా

హైదరాబాదు, మే 22

ప్రపంచంలో విలసిల్లుతున్న వివిధ సంస్కృతులు భారతీయ సంస్కృతి నుంచి ఉద్భవించి అభివృద్ధి చెందాయని దానివల్ల యీ దేశీయసంస్కృతి మిగతావాటికి మాతృస్థానం వహించిందని పేర్కొంటూ దాని పరిరక్షణకు పూనుకోవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ సనాతనధర్మ సమ్మేళనానికి చెందిన బహిరంగసభలో ఒకతీర్మానం చేయబడినది.

ఈబహిరంగసభ యీనెల 13వతేదీ రాత్రి స్వామి కరపాత్రజీ మహారాజ్ అధ్యక్షతన యిక్కడ జరిగింది.

మఠాలు, దేవాలయాలు భారతీయ సంస్కృతికి నిలయాలుగా రూపొందాయని యీ ప్రదేశాలనుంచే సంస్కృతిని ప్రతిబింబింపజేయు వేదాలు, శాస్త్రాలు, ఉపనిషత్తులకు సంబంధించిన ప్రచారం ప్రారంభం కావడం అనుక్రమంగా జరుగుచున్నదని యిలాంటిసంస్థలపైనను, తదితర మతసంస్థలపైనను అజమాయిషీ చేసే అధికారాన్ని పాశ్చాత్య చదువులలో నగ్గులేలిన ప్రముఖులకు వదంచేయకుండా ఆర్ష విజ్ఞానంలోను, వైదిక సాంప్రదాయాలలోను విశ్వాసము భక్తిశ్రద్ధలున్న వ్యక్తుల ఒప్పగించటం శ్రేయోదాయకమని సలహా యిస్తూ దీనిని పరిశీలించవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ మరొకతీర్మానం చేయబడినది.

రేపటి పౌరులుఅయ్యే నేటివిద్యార్థులకు పవిత్రమైన వేదధర్మాలపై మక్కువ,వాటినిఅవగతం చేసుకోవాలనే అభిలాష కొరవడితే వారు కేవలం భౌతికవాదులుగా రూపొందే పరిస్థితి యేర్పడుతుంది.దానివల్లయేర్పడే పరిణామాలదృష్ట్యా నేటి విద్యా పద్ధతులను సంస్కరించటం అవసరమని కళాశాలలలో సనాతనసభ భావిస్తున్నది. ఈ అవాంతరంరాకుండా చేయుటకు పాఠశాలలలోను, విద్యార్థులకు విధిగా సంస్కృతం బోధించాలని భారతీయ పౌరాణికేతిహాసములను (భగవద్గీత, రామాయణం, మహాభారతం)గురించి ఆమూలాగ్రంగా అవగతమయ్యేటట్లువిద్యార్థులకు చెప్పాలని సూచిస్తూ సభలో తీర్మానించబడింది.

బిహార్‌లో వడదెబ్బచే 24 గురి మృతి

గత పక్షంరోజుల్లో 13 గురు మరణించిన వైనం

పాట్నా, మే 22

పాట్నాజిల్లా బిహార్ షరీఫ్ సబ్ డివిజన్ లో గత పక్షంరోజుల్లో వడదెబ్బ వల్ల 12 గురు మరణించారు. మొన్న 10 సంవత్సరాల బాలుడు కూడ మరణించుటతో యీ సంఖ్య 13 కు పెరిగింది. ఈ 13 గురిలో ముగ్గురుపిల్లలు, ఒక ముదుసలి ఈ నలుగురు రాయగిరిలో చనిపోయారు.

గత 5 రోజులలో పహాడ్‌లో 5 గురు సరాన్‌జిల్లాలో ముగ్గురు కూడ చనిపోయినట్లు యిచటికి సమాచారమందింది.

ఈ వేసవిలో బీహార్ లో వడదెబ్బ వల్ల చనిపోయినవారి సంఖ్య మొత్తం 24 అయింది.

బీహార్ షరీఫ్ సబ్ డివిజనల్ లో నీటి ఎద్దడి కూడా యుంది. యితర కొన్ని ప్రాంతాలలో కూడ నీటి ఎద్దడి యున్నట్లు యిచటికి సమాచారమందింది.

1200 ఖైదీలకు ఐదులు 500 బుల్‌డోజర్లు

క్యాస్ట్రో ప్రతిపాదనకు రెవల్యూషన్ కౌన్సిల్ సమ్మతి

హవానా, మే 22

క్యూబాపై దాడి జరిపినపుడు నిర్బంధించిన 1200 ఖైదీలను 500 బుల్‌డోజర్లను తీసుకొని విడుదల చేయుటకు క్యాస్ట్రో వ్యతిరేక క్యూబా రెవల్యూషనరీ కౌన్సిల్ ప్రకటించింది.

ఈమధ్యే క్యూబా ప్రధాని ఫిడెల్ క్యాస్ట్రో యీ ప్రతిపాదన తన చేసియుండిరి అట్టిప్రతిపాదన తమకు సమ్మతమేనని గతరాత్రి రెవల్యూషనరీ కౌన్సిల్ అంగీకరించింది.

జాతీయ సమైక్యతకు హిందీదోహదం చేస్తుంది

శ్రీ జగ్‌జీవన్‌రాం ఆశాభావం

టిన్‌సుకియా(అస్సాం), మే 22

ప్రాంతీయ భాషలకు చెందిన వివిధ సంస్కృతులను సమీకృతం చేసి జాతీయ సమైక్యతను పెంపొందించుటలో జాతీయ భాషగా హిందీ తోడ్పడగలదనే ఆశాభావాన్ని కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం వెల్లడించారు.

నిన్నచట అఖిల భారత రాష్ట్రభాషా ప్రచార సమ్మేళన 10 వ వార్షిక సమావేశానికి మంత్రి ప్రారంభోత్సవము జరిపారు.

మనమూ మన కృషిని పరిపాలన, న్యాయ, రాజ్యాంగ విషయాలవరకే పరిమితం చేసుకోరాదు. అది సర్వవ్యాప్తంకావాలి, అప్పుడే మనమన్ని సమస్యలను పరిష్కరించుకోగలము. హిందీ మాట్లాడువారు, హిందీ భాషను బలపరచువారు. హిందీ మాట్లాడని ప్రాంతాల్లో దాని విషయములో యున్న భేదాభిప్రాయాలను తొలగించుటకు ప్రయత్నించాలని శ్రీ జగ్‌జీవన్ రాం కోరారు.

సడుస్తున్న రైలులో దోపిడి

ఆగ్రా, మే 22

రైలులో ప్రయాణిస్తుండగా ఆగ్రా సరోజిని మెడికల్ కాలేజి లెక్చరర్ డాక్టర్ బి. ఎమ్. గుప్తయొక్క మేనల్లుని పిస్తోలుతో గాయపరచి వారి కుటుంబాన్ని నలుగురు సాయుధులు దోచుకున్నారు. కాన్పూర్ కు 25 మైళ్ళ దూరంలో ఈ సంఘటన జరిగింది. దొంగల చేతులలో డాక్టర్ గుప్తా కుటుంబపు ఇతర సభ్యులకు గూడా గాయాలు తగిలాయి.

ముగ్గురు అస్సాం శాసన సభ్యుల రాజీనామా

సిల్చార్ కాల్పులపట్ల నిరసన

సిల్చార్, మే 22

కాచార్ జిల్లాకు చెందిన ముగ్గురు అస్సాం శాసన సభ్యులు రాజీనామా నిస్తూ నేడు స్పీకర్ కు టెలిగ్రామ్‌లు పంపారు. మే 19 న సిల్చార్ లో జరిగిన కాల్పులకు నిరసనగా వీరు రాజీనామాలు చేశారు. రాజీనామాలు చేసినవారు వీరు:

కరీంగంజ్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రణేంద్రమోహనదాస్, జ్యోత్స్నా చాందా (సిల్చార్-కాంగ్రెసు),విశ్వనాథ ఉపాధ్యాయ(కరీంగంజ్-పి. ఎస్. పి).

వైద్యుడు లేని మంధని వైద్యాలయం

మంధని, మే 22

గత నాలుగుమాసాలనుండి మంధని తాలూకా కేంద్ర వైద్యాలయంలో వైద్యుడులేడు. ఆరోగ్య మంత్రి శ్రీ వి.వి.జి. మే18న మంధని దర్శించినపుడు యీవిషయం వారి దృష్టికి తేబడింది. గత 4 మాసాల నుండి వైద్యుడు లేనందున తాలూకాప్రజలు మిక్కిలి యిక్కట్టుల పాలగుచున్నారు.

మంత్రి యీవిషయంలో తగుచర్య తీసుకుంటానని హామీ యిచ్చారు.

కర్బలామైదానంలో గాంధీపార్కుని ర్మాణం

ముఖ్యమంత్రివద్దకు మేయర్ ప్రభృతులరాయబారం

హైదరాబాద్, మే 22

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ వేదప్రకాశ్ దుసాజ్, సికింద్రాబాదుజిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అన్నం విశ్వనాథరావు యీరోజున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యను కలుసుకొని గాంధీపార్కునునిర్మించుటకుసికింద్రాబాదులోని కర్బలా మైదానాన్ని మునిసిపల్ కార్పొరేషన్ పరము చేయవలసిందని అభ్యర్థించారు. ఈ పురప్రముఖులిద్దరు ఈ క్రింది తీర్మాన అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

మునిసిపల్ కార్పొరేషన్‌లోని సికింద్రాబాదు విభాగానికి చెందిన కాంగ్రెసు పక్షీయ సభ్యులు చేసిన తీర్మానములో కర్బలామైదానములో రాష్ట్ర సచివాలయభవనాలను నిర్మించాలన్న సంకల్పముతో ప్రభుత్వము ఆస్థలాన్ని ఖాళీగా వుంచిందని ఆ ప్రాంతములో, దసరా, మొహరము పండుగ సమయాలలో జంటనగరాలకు చెందిన హిందూ-ముస్లింపౌరులు సమావేశము కావడానికి వీలైన చోటికి అక్కడ అందమైన పౌర ఉద్యానవనం నిర్మించబడాలని అఖిలమిస్తున్నారని పేర్కొనబడింది.

ఈ మైదానము కాందిశీకులకు చెందిన ఆస్తి అయినందున యిక్కడ ఉద్యానవనాన్నిసులభముగా వెంటనే నెలకొల్పవచ్చునని శ్రీ వేదప్రకాశ్ దుసాజ్, శ్రీఅన్నంవిశ్వనాథరావులు ముఖ్యమంత్రికి చెప్పారు.

ఒరిస్సాలో ఎన్నికల ప్రచారం

ఈవారంలో గరిష్ఠస్థాయి అందుకోగల వైనం

కటకు, మే 22

ఒరిస్సాలో ఎన్నికల ప్రచారోద్యమం ఈ వారంలో గరిష్ఠస్థాయికి అందుకోగలదు. వివిధ అఖిల భారత పార్టీల నాయకులు తమ అభ్యర్థుల ప్రచారానికి ఈవారంఒరిస్సారాష్ట్రపు వివిధభాగాలలో పర్యటిస్తారు.

మే 25వతేదీ ప్రత్యేక విమానంలో ప్రధానినెహ్రూ భువనేశ్వర్‌కు రాగలరు. కోస్తాజిల్లాలయిన పూరీ బాలాసోర్ మయూర్ భంజ్‌ల వీరు పర్యటిస్తారు. భువనేశ్వర్‌కు ఈ జిల్లాల పర్యటించి వచ్చినమీదట 27వ తేదీన ఎ.ఐ.సి.సి. సమావేశంలో పాల్గొనడానికి దుర్గాపూర్‌కు వెళ్ళుతారు.

ఒరిస్సా రాష్ట్రపు నాల్గు పశ్చిమ జిల్లాలలో కేంద్రఆర్థికమంత్రిమొరార్జీ దేశాయి నేటినుండి ఎన్నికల ప్రచారాన్ని జరుపుతున్నారు.

జుగాల్ హిమాల్ ఆరోహణలోజపాన్ జట్టు విఫలత

భాట్మండూ, మే 22

జుగాల్ హిమాల్ ఆరోహణలో విఫలత చెందిన జపాన్ పర్వతారోహకుల జట్టు తమ ప్రయత్నాన్ని విరమించింది.

7088 మీటర్ల ఎత్తుగ యీ హిమశిఖరాన్ని పూర్తిగా అధిరోహించుటకు 83 మీటర్లు మాత్రమే మిగిలియున్న సమయాన వారి ఉద్యమాన్ని విరమించారు

మే 18 న యీ జపాన్ బృందము శిఖరారోహణకుద్యమించింది. మరురోజు కూడ ఉద్యమాన్ని కొనసాగించు ఉద్దేశముండింది కాని అననుకూల వాతావరణంవల్ల విఫలత చెందింది. ఈ బృందం 18 గురితో కూడి యుండింది.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు,	మే 22
బంగారము	188-50
ఆర్నోక్ చీరులు	188-75
సవరన్	94-00
వెండి 100 తు.	282-00
చిల్లర	2-87

హిమాలయాలు భారతసంస్కృతి ప్రేరకాలు

వాటిపై చెడుదృక్కులను సారించువారిని దేశం సహించదని నెహ్రూ ప్రకటన

బోమ్డిలా, మే 22

హిమాలయాలు భారతీయ చరిత్రను, సంస్కృతిని ప్రేరితం చేశాయి. వాటిపై చెడు దృక్కులనుసారించు ఎవరినైనా దేశము సహించదని భారత-చైనా సరిహద్దుకు 50 మైళ్ళ మేరలో నున్న భోయిటం గ్రామములో జనరల్ ఇంజనీరింగ్ సైనికుల సమావేశములో మాట్లాడుచు ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటించారు.

గత సంవత్సరము యేర్పాటు చేయబడిన సరిహద్దు రోడ్ల సంస్థ క్రింద దేశ ఉత్తర సరిహద్దుల్లో వీరు రోడ్లను నిర్మిస్తున్నారు.

ఈమధ్యే చైనానుండి మనకు కలిగిన అపాయము మన హిమాలయా సరిహద్దును జాగృతం చేసింది.సరిహద్దు రక్షణకు చర్యలు తీసుకోవాలి అందుకే రోడ్లవసతి మంచిగా కల్పించుటకు తలపెట్టబడింది. ఈ పనులు శీఘ్రముగా పూర్తికావాలి కనుక సైన్యమున కప్పగించుట జరిగిందని శ్రీ నెహ్రూ అన్నారు.

పర్వత ప్రాంతాల్లో పనిచేయుట చాలా కష్టమనే విషయము తనకు తెలుసునని, కాని సైన్యము ప్రయానపు పనులకే ఉద్దేశించబడిందని, ఇంతవరకే వారు ఎంతో పనిచేసినందుకు తనకు సంతోషము కలిగిందని ఆయన చెప్పారు.

దేశ రక్షణకు ఐక్యత ముఖ్యము. ప్రజలు స్వల్ప విషయాలలో విభేదాలను విస్మరించి అవసర విషయాలపై దృష్టిని సారించాలని, సైన్యము ఐక్యతకు ఒక నిదర్శనము చూపిస్తుందని, దేశప్రజలు వీరినుండి గుణపాఠము నేర్చుకోవాలని శ్రీ నెహ్రూ అన్నారు.

పాక్ ఆఫ్గాను సరిహద్దు దాడులు

రావల్పిండి, మే 22

పాకిస్తాన్ ఎయిర్ ఫోర్స్ విమానాలు అఫ్గాన్ ఫిరంగి మరియు మెషిన్ గన్ స్థావరాలపై దాడిజరిపి కొన్నింటిని ధ్వంసంచేసినటుల పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల మంత్రి లెఫ్టినెంటు జనరల్ ఎం. షేక్ తెలిపాడు.

అఫ్గాన్ విమానాలు మిస్కిని సంగ్‌పురా ప్రాంతాలపై గత రాత్రి దాడి చేశాయట ఇవి రెండు సరిహద్దు గ్రామాలు పాకిస్తాన్ సరిహద్దు స్థానాలపై అఫ్గాన్ దళాలు నిరంతరం కాల్పుల జరుపుతూనే ఉన్నాయి.

గద్వాలలో వార్తాపత్రికా పరిశోధనాలయం

(మా. వి.)

గద్వాల, మే 22

గద్వాల మున్సిపల్ లైబ్రరి ప్రస్తుతము వార్తాపత్రికా పరిశోధనాలయముగా పనిచేస్తున్నది. ఏనాడూ పాఠకుడు ఆరోజు పత్రిక చూడాలని వెళ్ళినా వెనుకటి నెలలో వెనుకటి వారముపత్రికలో బల్లలమీదవుండుట తప్ప ఆనాటి పత్రికలు కనబడవు ప్రజలు మున్సిపాలిటీకి లైబ్రరీనన్ను కట్టినా తాజావార్తలు తెలుసుకొనుటకు నోచుకోలేదు. ఈ మున్సిపల్ లైబ్రరీకన్నా స్థానికంలోని కాఫీ హోటళ్ళు యెన్నో రెట్లు యెక్కువగా ఉపయోగపడుతున్నవి. ఏ హోటలుకు వెళ్ళినా ఒక కప్పు కాఫీకి వెనుకకు పోకపోతే గద్వాలకు వచ్చే అన్ని దినపత్రికలూ ఆనాటివి పాఠకులకు చదువుకోడానికి లభిస్తున్నవి.

ఆ పాఠ పత్రికా దర్శనం కూడా మున్సిపల్ లైబ్రరీలో చప్రాసిదయాధర్మంమీదఆధారపడింది. సాయంత్రం మాత్రం ఆ చప్రాసికి పనితీరికైనపుడు వెళ్ళి వాకిలి తీస్తాడు. మళ్ళీ వెళ్ళిపోతాడు. అక్కడి పత్రికలూ సంచికలూ యెవరైనా తీసుకపోయి గా, యింకే విధంగా అమ్ముడుపోయినా అడిగే నాధుడే వున్నట్టుగా లేదు. వార్తాపత్రికలు అధికారులు చదువుకొన్న తర్వాతనే ప్రజల మొగాన తెచ్చివేస్తున్నారు లైబ్రరీలో. గత నూనం 29 వ తేది గద్వాలలో మహబూబునగరం నుండి జాయింటు కలెక్టరుగారువచ్చి క్యాంపు చేయగా ఆరోజు సాయంత్రం 7 గంటలవరకు ఒక్క దినపత్రికా లేదు. పత్రికలు తెచ్చివేస్తున్న వ్యక్తిని మా విలేఖరి విచారించగా జిల్లానుండి వచ్చిన కలెక్టరుగారు తెప్పించుకున్నారన్నాడు. ఈ లైబ్రరీలోగల రేడియో సాయంత్రము వార్తల ప్రసారానికి మాత్రం వాడుతారు. అక్కడిచప్రాసీ రేడియో తనకు తోచినట్టుపెట్టి గదిశాళంవేసి పోతాడు. రేడియో ధ్వని అక్కడి పాఠకులను మర్నాడు యింక మళ్ళీ యిక్కడికిరాము అని ముక్కుచెంపల వేయిస్తుంది. ఒకవాడు మా విలేఖరి వెళ్ళిచూడగా అచట చప్రాసి అదృశ్యమైనాడు. కొందరు పాఠకులను విచారించగా రేడియోపెట్టి వెళ్ళుతాడనీ రాత్రి వాకిళ్ళు మూయడానికి వస్తాడనీ అన్నారు. ఈ పరిస్థితుల గురించి ఒక మున్సిపల్ సభ్యుని, యీ సారికూడా యెన్నికైనసభ్యుని విచారించగా లైబ్రరిని ఉదయమూసాయంత్రమూ తెరచి వుంచాలని నిర్ణయము చేసినాడు.

ఈసారి యెన్నికైన మున్సిపల్ సభ్యులతో కొత్త మున్సిపల్ కమిటీ నిర్మాణం కావలసిన యీనెల 22 వ తేది సమీపించడంతో గద్వాల మున్సిపాలిటీ అధికారులు రాత్రిళ్లు పెట్రోమాక్సులైట్లు పెట్టుకొనివినులుముగించుకొంటున్నారు. యెన్నో మూలలు ముక్కిపోయిన వ్యవహారాలు అర్ధరాత్రిళ్ళే ముగిస్తున్నారు. "దంచిన మ్మకు బుక్కినవే చాలు" అనిగదా?

గద్వాల పంచాయతీ సమితి కార్యవ్యవహారాలవల్ల అధ్యక్షుని అనాసక్తయోగం ఫలితంగా సమితి అధికార వర్గమువారికి రోజూ ఉగాది పండుగ అవుతున్నది. సమితి జీవుకారు రిపేరీ ఖర్చుల క్రింద వి. డి. ఓ గారు కొన్ని వేల రూపాయలు శాంక్షన్ చేయించుకున్నారనీ కాని ఆజీవునకు అన్నిపరికరాలూ ముఖ్యమైనవన్నీ పాతవే అనీ బాధ్యులయిన స్థానిక శాసన సభ్యుని వర్గాలవారు అంటున్నారు. గ్రామాలకు సప్లై చేయబడిన ప్రథమ చికిత్సా ఔషధముల పెట్టెలకని కొన్నివందలు గ్రాంటు చేయబడినవనీ, కానిఒక్కొక పెట్టెలో నాలుగైదు రూపాయల మందులకన్నా యెక్కువ లేవనీ, అలాంటిపెట్టెలు పాఠకకు మించిలేవనీ అంటున్నారు.

గద్వాలలో జనరల్ హాస్పిటాలు నగరానికి దాదాపు మైలున్నర దూరములో వుండడముతో సాధారణ రోగులకుపయోగకరముగా నగర గర్భములో హౌస్ డిస్పెన్సరీ వెలకొల్ప

(నాలుగవ చూడుడు.)

కమ్యూనిటీ డిన్నర్ల గ్రాంట్లు రద్దు

హైదరాబాదు, మే 22

అస్పృశ్యతా నివారణకు సంబంధించిన కార్యక్రమం నిర్వహించే సందర్భంలో కమ్యూనిటీ డిన్నర్లు యేర్పాటు చేయటానికై రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేస్తున్న గ్రాంట్ల మొత్తాలను రద్దుచేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం నేడు పత్రికల వారికి చెప్పారు.

విందులకై ఇప్పుడు మంజూరు చేస్తున్న గ్రాంట్ల మొత్తాన్ని మరో విధంగా హరిజనుల అభ్యున్నతికై వినియోగిస్తే ఆశించిన ఫలితం కనపడుతుందని ప్రస్తుత యేర్పాటువల్ల యేమంత ప్రయోజనం కనపడటం లేదని ఆమె పేర్కొన్నారు.

నాగార్జున సాగర్ న్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునికి వీడ్కోలు

విజయపురి, మే 22

స్థానిక నాగార్జున సాగరోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ తెలికిచెర్ల సూర్య ప్రకాశంగారి పదవీ విరమణసందర్భమున మే 18న సాయంకాలముపాఠశాలలోవీడ్కోలు సభ శ్రీ ఎ. వి. రంగనాథస్వామి సూపరింటెండింగ్ ఇంజ

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

బుధవారం, మే 24

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: సంప్రదాయ కీర్తనలు, 7-00 తె-వా, 7-15 డి. సరోజ, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, రాగ్ దేశ్, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే, 1-00 మహిళా సమాజం, 1-30 లయ విన్యాసం: త్రిశ్ర త్రిపుటతాళం, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీతము, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ వివరణ, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కదంబ కార్యక్రమము (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 జ్ఞానేశ్వరి కీర్తన: స్థితప్రజ్ఞ లక్షణవర్ణన్ ప్రవచనము (హిందీ), బాలచంద్ర ఆప్టే, 7-30 రేడియో వార్తావాహిని, 7-40 విరామ సంగీతం, 7-45 మూడవ ప్రణాళిక ప్రాధాన్యము ప్రసంగము, 7-55 విరామ సంగీతం, 8-00 నాటిక (మదరాసు నుండి రిలే), 8-30 హిందూస్థానీ శాస్త్రీయసంగీత్ బార్ లోక్ ప్రియతారా సంకూర్ జయదేవ్ సింగ్ తో సరిచయం (హిందీ), 8-45 శైలజా మహాబలేశ్వర్ కర్: ఖయాల్ కామోద్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 డి సరోజ, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి తిరిగి తమ జీవితానందమును యోగ్యత సంపాదించుటకు నేడే సుప్రసిద్ధి గాంచిన గవర్నమెంట్ రిజిస్టరుపొందిన డాక్టర్ చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. వారి దివ్యానుభవముతో నిరాశ చెందిన వేలకొలది యువకులకు జీవించటానికి ఇచ్చను, ఉత్సాహాన్ని కలుగజేశారు. కావున ఈ సువర్ణావకాశమువల్ల లాభము పొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ: 8 గం: నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్, బాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్ హైద్రాబాదు.

రైవాస్ కిండర్ గార్టెన్ స్కూల్

కె. జి. మరియు ప్రాథమిక తరగతులకు పసిపిల్లలను తయారు చేయబడును. హిందీ, తెలుగు, ఇతరసబ్జెక్టులతో ఇంగ్లీషుమీడియం, పత్రవర్తనకు ప్రత్యేకశ్రద్ధ తీసుకోబడును. ప్రవేశముల కొఱకు రైరెక్ట్రస్‌తో సంప్రదించండి:-

శ్రీమతి రతన్ రైనా 3-5-134, రామ్‌కోట్, తిలక్ హాల్ ఎదుట.

(A. A.)

నేటి నుండి గురువారం వరకు ప్రతిరోజు 2-00 గం॥ ప్రత్యేక మ్యాటినీ

జెమినీ పిక్చర్స్:

బాలనాగమ్మ

కొత్త ప్రింట్ (తెలుగు)

తా: పుష్పవల్లి, కాంచనమాల, సుబ్బారావు.

కమల్ టాకీస్ చాదర్ ఘాట్.

హైద్రాబాద్ & సికింద్రాబాద్ టైర్ సిండికేట్

ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల రిజిస్ట్రేషన్ కార్డులలో దిగువ నంబర్లు గలిగి యుండి ఇంతవరకు టైర్లు సప్లయి కానట్టివారు, హైద్రాబాద్ పబ్లిక్ గార్డెన్ రోడ్‌లో గల మా కార్యాలయముతో సంప్రదించవచ్చును. టైర్లు తీసుకొనే సమయమున వాహనము యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఇన్స్యూరెన్సు పాలసీలు మరియు సిండికేట్ రిజిస్ట్రేషన్ కార్డు చూపించవలసి యుండును.

7.00-20 నెంబర్లు 110 నుండి 127
7.50-20 నెంబర్లు 765 మరియు 1 నుండి 20
8.25-20 నెంబర్లు 91 నుండి 102
9.00-20 నెంబర్లు 141 నుండి 145

2-6-61 సాయంత్రం వరకు టైర్లు యివ్వబడును.

టెండరు నోటీసు

రెండు నుండి మూడు సంవత్సరముల వయస్సు గల సుమారు 100 దున్నపోతులను 1961-62 సం॥ నకు సప్లయిచేయుటకు సీలు వేసిన టెండర్లు 6-6-61 వ తేదీ సాయంత్రము 3-0 గం॥ వరకు, వెటర్నరీ ఇన్ వెస్టుగేషన్ ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ గారిచే కోరబడుచున్నవి.

టెండరు చేయదలచినవారు దరఖాస్తుపారము, ఇతర వివరములు, పై ఉదహరించిన ఆఫీసరుగారి ఆఫీసునుండి పొందవచ్చును.

సదరు టెండరుఫారము మరియొకరికి చెల్లనేరదు.

వెటర్నరీ ఇన్‌వెస్టుగేషన్ ఆఫీసరు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

16 వ సంయుక్త వారం!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి

భార్యాభర్తలు

కమల్ రాజేశ్వర్

హైద్రాబాద్ సికింద్రాబాద్ నేడు 2 ఆటలు: 6-00, 9-30. మరియు శ్రీనివాస్ - వరంగల్.

—నవయుగ విడుదల.

6 వ దిగ్విజయ సంయుక్త వారం!

డి. బి. ఎన్. వారి

పెండ్లి పిలుపు

తా: ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ, సూర్యకాంతం, నాగయ్య, పేకేటి.

అశోక్ చిత్రా లక్ష్మి వేంకటలక్ష్మి

హైద్రాబాద్ సికింద్రాబాద్ వరంగల్ ఖమ్మం

ఆటలు: 6-00, 9-30. —పూర్ణా రిలీజ్.

కరీంనగర్-హుస్నాబాద్ బస్‌ప్రయాణీకుల యిక్కట్లు

కరీంనగర్, మే 22

కరీంనగర్ జిల్లా పొట్టపల్లి గ్రామానికి చెందిన శ్రీ పి. రాంరెడ్డి హుస్నాబాద్ కరీంనగర్‌కు చెందిన శివ బస్ రూట్ స్టేజికి సంబంధించిన బస్సులలో ప్రయాణించు ప్రయాణీకులు యెదుర్కొంటున్న యిబ్బందులను పేర్కొంటూ యిటీవ ఒక ప్రకటన చేశారు.

హుస్నాబాద్-కరీంనగర్‌కు చెందిన బస్ రూట్‌లో ముఖ్యంగా పనివేళలందు ప్రయాణంచేసేవారు ఆ సమయంలో యెదురయ్యే రద్దీని ఎదుర్కొనక తప్పుటలేదు. ఈ మార్గాన యిదివరకు ఒక బస్సు మాత్రమే హుస్నాబాదు - కరీంనగర్ ల మధ్య తిరుగుతుండేది. ఉదయపు వేళలందు పని చేసేవారలమీద వెళ్లేవారి రద్దీ యెక్కువగా వుంటున్నదని యీ ప్రాంతీయులు అధికారులకు చేసిన అభ్యర్థనల దృష్ట్యా యీనెల 11 వ తేదీనుంచి ఉదయము 9 గంటలకు కరీంనగర్‌కు చేరునట్లు మరో బస్సును యీ ప్రాంతంలో తిప్పుటకు హనుమకొండకు చెందిన శ్రీయం శ్రీనివాస రెడ్డికి ఒక రూట్ పర్మిట్‌ను అధికార్లు మే 1 వ తేదీన మంజూరుచేయటం జరిగింది. ఈపర్మిటువల్ల కార్యాలయాలలో పనిచేసే సిబ్బందికి వృత్తివ్యాపారాలు సాగించుకొనేవారికి ప్రయోజనకారి కాగలదన్న ఆశాభావంపొడసూపింది.

కొత్తగా రూట్ పర్మిట్ పొందిన శ్రీ శ్రీనివాసరెడ్డి యీ ప్రాంతంలో ఉపయోగపడుటకు నియోగించిన బస్ (సర్వీసు) చాల పాత నరుకు కావటం చేతను అది కష్టంమీద గంటకు 5 లేక 6 మైళ్ళుపోయే శక్తికలిగి వున్నందున మొదటిరోజునే నిర్ణీతవేళకు దాని గమ్యస్థానానికి చేరుకోలేకపోయింది. దీనివల్లన్నూ మరో బస్సు అందుబాటులో లేనందువల్లనూ యీ బస్సులోని ప్రయాణీకులు అనేకయిబ్బందులకు గురికావలసి వచ్చింది. ఈప్రయాణీకులలో చేరివున్న పిల్లలు ఆడవారు యెండవేడికి తట్టుకోలేక చాల అవస్థల పాలైనారు. ఈ బస్సు యజమాని ఆ మరురోజునుంచి యీ రూట్ గుండా బస్సును నడుపుట విరమించటము తటస్థించింది. కరీంనగర్‌కు 50 మైళ్ళ దూరములో వున్న హనుమకొండకు (మధ్య) నడిచే బస్సు సర్వీసులలో యీయనకువాటా వున్నది. ఈ రూట్‌మీద నడిచే బస్సు సర్వీసులపైనే వీరు శ్రద్ధ తీసుకొంటున్నారని హుస్నాబాద్ - కరీంనగర్ బస్సు సర్వీసు విషయములో పట్టించుకోవటము లేదని చెప్పటానికి పై దృష్టాంతములే చాలు. కొత్తవారు (బస్సు యజమానులు) హుస్నాబాద్-కరీంనగర్ రూట్ పై తమ బస్సులను నడుపుటకు యిష్టపడుతున్నప్పటికి వారికి తగినంత ప్రోత్సాహంలేనందువల్ల వారి ఉత్సాహము కార్యరూపం తాల్చటంలేదు. పనివేళలందు బస్సులు అందుబాటులో లేని కారణాన యిక్కడి ప్రజలు అనేక యాతనలనుభవించవలసివస్తుంది. ఈ పరిస్థితులన్నిటిని గమనించి అధికారులు కొత్తవారికి యీ విషయములో అవకాశం లభింప చేయటమో లేక ఆర్.టి.సి. బస్‌లకు యీ బాధ్యతను ఒప్పగించటమోచేసి తద్వారా యీ ప్రాంతీయులకు పనివేళలందు సరియైన రోడ్డురవాణా సౌకర్యాలను అందచేయవలసిందనిఅభ్యర్థిస్తున్నాను.

60.12 4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాదు ఎ వలె, 9-15 సంగీత నాటకగీతాలు, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని: (హైదరాబాదునుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాదు వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 సి. మునిరత్నమ్మ, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 "రేడియో వార్తావాహిని" (హైదరాబాదునుండి రిలే), 7.40 లలిత సంగీతం, 8-00 నాటిక (మదరాసునుండి రిలే), 8-30 ఆకాశవాణి వాద్యబృందం, 8-45 సన్నిహిత సంగీత సంప్రదాయాలు, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం, 9-30 టాగూర్ పై ప్రసంగము, 9-50 సి. మునిరత్నమ్మ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

వార్తా పత్రికా పరిశ్రమ పరిస్థితుల విచారణ

ఉన్నతాధికార సంఘాన్ని నియమించ వలసినదిగా అభ్యర్థన

త్రివేంద్రమ్, మే 22

వార్తా పత్రికల యజమానులే చేతుల్లోనడవలేక వారి ప్రాబల్యం క్రింద పనిచేసే వార్తా సంస్థలు రూపొందుతుండటం పట్ల భారత వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆందోళనను వ్యక్తం చేస్తూ వార్తా సంస్థల మేనేజిమెంటు మరియు వ్యవస్థ గూర్చి ప్రెస్ కమిషన్ చేసిన సిఫారసుల అమలుపరచడంలో ప్రభుత్వము విఫలమైనందుకు విచారాన్ని వ్యక్తంచేసినది.

ఈ పరిస్థితి సరియైన వార్తల సేకరణకు స్వతంత్రమైన చిన్న తరహా వార్తా పత్రికల అభివృద్ధికి భంగకరమైన విధంగా ఉన్నదని ఒక తీర్మానములో ఫెడరేషన్ సూచించినది.

ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియాను పబ్లిక్ కార్పొరేషన్‌గా మార్చాలని గూడా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మహాసభ భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించినది.

వార్తా పత్రికా పరిశ్రమ వ్యవస్థను పరిశీలించి తగు సిఫారసుల చేయడానికి ఒక ఉన్నతాధికార కమిషన్‌ను నియమించాలని గూడ కోరబడింది. గుత్త పెట్టుబడిదార్ల ప్రాబల్యం పత్రికలపై పెరుగుతున్నందుకు తన ఆందోళనను వ్యక్తపరిచింది. గొలుసు పత్రికలు ఏర్పడటాన్ని పత్రికలపై యాజమన్యం కేంద్రీకరింపబడటాన్ని ప్రభుత్వం ప్రోత్సహించరాదని గూడా కోరబడింది.

3 వేలుగల సూటుకేసుతో పోర్టర్ మాయం

సాహెబ్‌గంజ్ (బిహార్) మే 22

ఒక మహారాష్ట్రీ హిందీ రచయిత శ్రీ అనంతగోపాల్ షెవారె యీ వారాంతమున తన సూట్‌కేసును పోగొట్టుకున్నారు. మూడు వేల రుపాయలు, దుస్తులుయున్న సూటుకేసును మనిహార్ ఘాట్‌లో స్టీమర్ నుండి దిగిన వెంటనే రైల్వేస్టేషన్‌కు తీసుకవెళ్ళుమని ఒక పోర్టర్‌కు యిచ్చాడట. ఆపోర్టర్ సూటుకేస్‌తో మాయమయ్యాడు.

వార్ధారాష్ట్రీభాషా ప్రచారసమితి నుండి గాంధి పుష్కర్ (రు. 1500 బహుమతి) ను స్వీకరించ శ్రీ అనంతగోపాల్ అస్సాంలోని టిన్‌సుకియాకు వెళ్ళుచుండ యీ సంఘటన తటస్థించింది.

సూలూరుపేట స్టేషన్‌లో శ్రీ ఎన్. ఎన్. సి. తిరుమలాచారి శవం

గూడూర్, మే 22

హైద్రాబాదు ఆల్ ఇండియా రేడియో కళాకారుడు శ్రీ ఎన్. ఎన్. సి. తిరుమలాచారి శవం మే 18 న సూలూరుపేట రైల్వే స్టేషన్ ఆవరణలో కనుగొనబడింది. శ్రీ తిరుమలాచారి ఒక స్నేహితుని కలియుటకై సూలూరుపేటకు వచ్చి యుండిరట. సూలూరుపేట సివిల్ అసిస్టెంట్ సర్జన్ శవ పరీక్ష జరిపారు. వారి మరణం అనుమానాస్పదంగానే యుందని తెలిసింది పోలీస్ దర్యాప్తు జరుగుచున్నది.

మే 24 న సంపూర్ణహర్తాళ్ పశ్చిమ బెంగాల్ వామపక్ష నాయకుల పిలుపు

కలకత్తా, మే 22

అస్సాం ప్రభుత్వం అనుసరిస్తున్న పోలీస్ విధానాన్ని ప్రత్యేకముగా సిల్చార్ పోలీస్ కాల్పులకు నిరసన తెలుపుటకై మే 24 న సంపూర్ణ హర్తాళ్ జరుపాలని పశ్చిమ బెంగాల్ వామపక్షనాయకులు పిలుపునిచ్చారు.

కోహీర్‌లో స్వతంత్ర పార్టీ యేర్పాటు

జహీరాబాద్, మే 22

ఇచటికి 8 మైళ్ళ మేరలోగల కోహీర్ టౌన్‌లో స్వతంత్ర పార్టీ శాఖ యేర్పాటైంది. ఈ శాఖ శ్రీ ఉస్మాన్ హుసేని అధ్యక్షులుగ, శ్రీ మూసిర్ దాస్ ఉపాధ్యక్షులుగ, శ్రీ గులాం ముర్తజా కార్యదర్శిగ, శ్రీ లక్ష్మణయ్య సహాయ కార్యదర్శిగ ఎన్నుకోబడినారు. మెదక్ జిల్లా స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షులు శ్రీ కె. నారాయణరెడ్డి యీశాఖ యేర్పాటును పర్యవేక్షించారు.

వరంగల్‌లో భవన నిర్మాణ కార్మికుల సమ్మె

వరంగల్, మే 22

వరంగల్, దాని పరిసర ప్రాంతాలకు చెందిన 8000 భవన నిర్మాణ కార్మికులు మే 18 న ఒక రోజు నిరసన సమ్మె చేశారు. కార్మికులంతా సమావేశమై వేతన నిర్ణాయక సంఘ సిఫార్సులను పూర్తిగా ప్రభుత్వ మంగీకరించాలని అభ్యర్థిస్తూ ఒక తీర్మానంచేశారు అంతకు ముందు ఊరేగింపుకూడ జరిగింది. ...—

నల్లగొండ క్లాక్‌టవరు దుస్థితి

(మా. వి.)

నల్లగొండ, మే 22

నల్లగొండ పట్టణమునకు ఒక మున్సిపాలిటీ అంటూ వున్నది. యీ మున్సిపాలిటీకి ఒక టైర్‌మన్, ఒక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తగినంత సిబ్బంది అన్నిహంగులు లక్షణంగా యున్నవి. కాని పరిపాలనా వ్యవహారములో మున్సిపాలిటీ ప్రజానీకముయొక్క మన్ననలను చూరుగొనుట లేదనుటలో అతిశయోక్తి ఏమీ లేదు! పురపాలక సంఘము ఇంటి పన్నులు వసూలు చేయుటలో సైకిళ్లకు లైసెన్సులు యివ్వడములో ప్రదర్శిస్తున్న శ్రద్ధలో కొంత భాగమయినా ప్రజానీకము యొక్క కనీస అవసరాలను తీర్చుటలో ప్రదర్శించినా బాగుండునేమో? స్థానికంలో ఐదు రోడ్ల కూడలి మధ్య నిజాంప్రభుత్వ హయాములో ఒక ఎత్తైయిన టవరు దానిపై చతుర్ముఖమయిన ఒక పెద్ద గడియారమును అమర్చబడి యుండెను. ప్రస్తుతము ఆ గడియారము యొక్క నిర్వహణ పురపాలక సంఘమునకు చెందియున్నది.

యీ గడియారము నడకలో ఒక విశేషము మాత్రముయున్నది. స్థానికమునకు మంత్రి పర్యులు లేక ప్రభుత్వ ఉన్నతాధికారులు, అరుదెంచుచున్నారని తెలియగానే యీ టవరుపైనున్న గడియారము సమయ సూచన చేస్తూ వుంటుంది. మిగతా రోజులలో గడియారములోని రెండుముళ్ళు చైతన్యరహితముగా విశ్రాంతి పొందుతూ వుంటాయి. యీ పరిస్థితి కొన్ని నెలలు గడచి సంవత్సరాలుగా మారుచున్న గడియారము విషయములో ఏ విధమైన అభివృద్ధికరమైన మార్పు కనపడదు. యీ విషయములో నల్లగొండ క్లాక్‌టవర్ పరిస్థితి అనే శీర్షికతో వార్తా పత్రికలలో వార్తలు కూడ ప్రచురింపబడినవి. యీవార్తను నల్లగొండలోని మా విలేఖరి స్థానికము న్సిపల్ చైర్మన్ దృష్టికి తేగా గడియారములో గొప్ప సాంకేతిక లోపాలు లేవని కేవలము. "కీ" యివ్వకనే గడియారము సదా ఆగియుంటుందని సమాధానం చెప్పారు. యీ విషయములో నల్లగొండజిల్లా పరిషత్తు చైర్‌మన్, మునిసిపల్ చైర్‌మన్‌కు ఒకలేఖ వ్రాస్తూ గడియారపు పరిస్థితిని సంతృప్తికరముగా చేయగలరని ఆ లేఖలో పేర్కొన్నారు. యీ గడియారము టవరుపైనుండుట చేత నిచ్చెన సౌకర్యము లేక కీ యివ్వలేకపోతున్నామని మునిసిపల్ ప్రతినిధి ఒకరు తమను తాము సమర్థించుకుంటున్నారు. నల్లగొండ మునిసిపాలిటి ఒక నిచ్చెన చేయించడములో వెనుకంజ ఎందుకు వేయుచున్నదో అనూహ్యముగా వుంది.

యీ గడియారమునకు కీ యివ్వటానికై ఒక నిచ్చెన నిర్మాణానికి ఒక కౌన్సిలర్‌కు కొంత డబ్బు యివ్వడం జరిగింది. యీ డబ్బు "కరి మ్రింగిన వెలగ పండు" అనే సామెత రూపములో ఆ కౌన్సిలర్ వద్దనే విశ్రాంతి పొందు చున్నది. యీ విషయములో పురపాలక సంఘము ఆ కౌన్సిలర్‌కు ఒక నోటీసుకూడ యిచ్చియున్నది. యీ చట్టబద్ధమైన కార్యక్రమము రూపొందించబడగనే ఆ కౌన్సిలర్ పురపాలక సంఘ సమావేశాలకు మానివేయటము జరిగినందున పురపాలక సంఘము అతనియొక్క సభ్యత్వాన్ని రద్దుపరచినదట. ఏదిఎలావున్నా మునిసిపాలిటీలో జరుగుచున్నకుంబకోణము ప్రస్తుతానికి ప్రజల కనవసరమయిన, ప్రజల అవసరాలను తీర్చుట పురపాలక సంఘముయొక్క ప్రథమ కర్తవ్యము.

నల్లగొండలో వడగండ్ల వాన

నల్లగొండ, మే 22

నల్లగొండ స్థానికంలో యీదినము సాయంత్రం సుమారు 8 గంటలకు దాదాపు 5 నిముషములపాటు వడగండ్లవాన కురవడం జరిగింది.

ఎస్. ఎస్. ఎల్. సి. అక్టోబర్ పరీక్షలు

ప్రైవేట్ అభ్యర్థులకు సూచనలు

హైద్రాబాద్, మే 22

1961 అక్టోబరు నెలలో జరుగనున్న ఆంధ్ర ఎస్. ఎస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలకు హాజరు కాదలచిన ప్రైవేట్ రెగ్యులర్ (అభ్యర్థులు)విద్యార్థులు పరీక్షల దరఖాస్తులను వారి ఫొటోలు జోడించి లోగడ తాము చదివిన సెకండరీ స్కూళ్ళ ప్రధానోపాధ్యాయుల ద్వారా సంపాలని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల శాఖ కమీషనర్ కార్యాలయంనుంచి యిటీవల విడుదలైన ప్రకటనలో నేర్కొనబడినది.

ఈపరీక్షలకు పూర్తిగా హాజరుకాదలచిన అభ్యర్థులు రూ. 16లు, మూడు సబ్జెక్టులకుగాని అంతకు తక్కువ సబ్జెక్టులకు చెందిన పరీక్షలకు కూర్చొనదలచినవారు రూ 11లు పరీక్షరుసుము ముందుచెల్లించి దాని రసీదుతో సహా పైవిధంగా వారివారి దరఖాస్తులను జులై 21వ తేదీలోపల ప్రభుత్వ పరీక్షల కమీషనర్ కార్యాలయానికి పంపేయెడల వాటికి పెనాల్టీ చెల్లించనక్కరలేదని, పెనాల్టీ రుసుము రూ.2 లు చెల్లించిన దరఖాస్తులు జులై 31 కమీషనర్ కార్యాలయానికి చేరాలని ప్రకటనలో చెప్పబడినది.

ప్రాంతీయ భాషకు చెందిన ఒకటి రెండు భాగములు ఒక అంశముగా గుర్తించబడుతుందని దానిలో తెలుపబడినది. ఈ పరీక్షలకు ప్రైవేటుగా కూర్చొనే అభ్యర్థులు నిర్ణయించబడిన దరఖాస్తు పత్రాలు (బి.ఫారం) హాల్ టికెట్లు, గుర్తింపు ధృవ పత్రాలు సెకండరీస్కూళ్ళ హెడ్మాస్టర్ల వద్దను, ప్రైవేట్ రెగ్యులర్ అభ్యర్థులు (టిచర్లు అయినచో) ఆయా స్కూళ్ళ డిప్యూటీ యిన్‌స్పెక్టర్ల వద్దను పొందవచ్చును. వారికి యిబ్బందికూడ లభ్యం కానిపక్షంలో వారుజిల్లా విద్యాశాఖాధికార్లకు యీ సందర్భంలో వ్రాయవలసిందని, తిరుగు జవాబుల నిమిత్తం పోస్టల్ బిళ్లలు అంటించిన కవరులు ఆ ఉత్తరాలకు జతచేసి పంపాలని ప్రకటనలో సూచన చేయబడినది విడిగా తపాలా బిళ్ళలు ఉత్తరాలతో పంపరాదని సెల్ఫ్‌అడ్రస్‌వున్న కవరులతో రాని రిక్విజిషన్ లేఖలకు సమాధానములు యివ్వబడవని ఎస్ ఎస్. ఎల్. సి పరీక్షల అభ్యర్థులకు ఈ ప్రకటనలో స్పష్టం చేయబడినది.

...—

రాష్ట్ర గీత పారిశ్రామిక మహాసభ

హైద్రాబాదులో జూన్ 5 న

హైద్రాబాద్, మే 22

ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక మహాసభ హైద్రాబాద్‌లోని ప్రతాప గిర్జిఖాలీలో వచ్చేనెల 5వ తేదీన జరుగుతుంది. గీత పారిశ్రామికులు యెదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో కొత్తగా అమలులోకి రానున్న మద్య నిషేధ చట్టంవల్ల యేర్పడే పరిస్థితులను గురించి మహాసభలో చర్చలుజరుగుతాయని ఎక్సైజ్ గీత పారిశ్రామికుల సహకార సంస్థలకు సంబంధించిన సమస్యలుకూడ సభలో పరిశీలించబడతాయని తెలుస్తున్నది.

మహాసభ సందర్భంలో యేర్పడ్డ ఆహ్వానసంఘ సభ్యులు శ్రీయుతులు శంకరనారాయణ గౌడ్, ఎల్. నరహరిగౌడ్, పాతూరి లింగంగౌడ్, బి. దయానందగౌడ్ ప్రభృతులు మెదక్ నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలో పర్యటించి సభజరపడానికిగల కారణాలనుఆయాప్రాంతాలకుచెందిన గీత పనివారికి వివరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందని విజ్ఞప్తిచేశారు.

నల్లగొండజిల్లా అభివృద్ధి

సంపూర్ణ సహకారం అందజేయ గలనని ముఖ్యమంత్రి

దామోదరం సంజీవయ్య వివరణ

(మా వి)

నల్లగొండ, మే 22

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య జిల్లా పరిషత్తు నూతన కార్యాలయభవనమునకు శంకుస్థాపన చేశారు. యీ సందర్భంలో నల్లగొండ జిల్లాపరిషత్తు అధ్యక్షులు స్వాగతోపన్యాసము చేశారు. యీ స్వాగతోపన్యాసములో జిల్లాపరిషత్తు అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి ప్రసంగిస్తూ 1960-61 సంవత్సరములో 66రోడ్లు 166 మంచినీటి బావులు, 32 పాఠశాల భవనములు, 42 యితర పనులకు, రు. 11,84,000 కు ఖర్చుచేయబడినవన్నారు. ఉన్నత విద్యా విషయములో ప్రసంగిస్తూ ప్రస్తుతము 72 ఉన్నత పాఠశాలలు, జిల్లాపరిషత్తుకు అధీనము చేయబడినవి. వైద్య సౌకర్యాలు, ఖరీఫ్ ఆహారోద్యమములో జిల్లా పరిషత్తు చాల త్వరితగతిని పురోగమించింది. జిల్లా స్థాయిలో మూడవ పంచవర్ష ప్రణాళికకాలమున కార్యక్రమము రూపొందించబడుతున్నారు.

న్యూఢిల్లీకి ప్రధానినెహ్రూ రాక

న్యూఢిల్లీ, మే 22

అస్సాం మరియు నేఫా ప్రాంతాల పర్యటించి ప్రధాని నెహ్రూ నేటి ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు.

సభావేదికపై ముఖ్యమంత్రిని జిల్లా పరిషత్తుసభ్యురాలు కుమారికమలపుష్పమాలాలంకృతులను చేశారు. యీ సందర్భంలో ఏర్పాటుచేయబడినసమావేశములో నల్లగొండజిల్లా పరిషత్తు సభ్యుడు సి. అబుయూసుఫ్ యం. యల్. సి. దేశాభ్యున్నతికి కాంగ్రెస్ చేయుచున్నకృషినిగూర్చి వివరీకరించారు. తదుపరి శ్రీ వడ్డేపల్లి కాశీరాం యం. పి. ప్రసంగించారు.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రసంగిస్తూ, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు పఠించిన స్వాగతోపన్యాసములో 160 మంచినీటిబావులు జిల్లాలోని వివిధ ప్రదేశాలలో త్రవ్వబడినవన్నారు. యీ 160 బావులు త్రవ్వబడినా యంటే నేను చాలా హర్షిస్తున్నానన్నారు. నేడుగ్రామాలలో మరియు పట్టణాలలో మంచినీటి సరఫరా ఒక అత్యంత ప్రధానమయిన సమస్యగా వుందన్నారు. పంచాయతీ కమిటీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులు, ఎన్నిలక్షలురు. 11వ్యయం చేసైనా మానవునికి ప్రధానమయిన నీటి అవసరాలను తీర్చాలన్నారు. యీ విషయములో నల్లగొండ జిల్లా పరిషత్తుచేసిన కృషి చాల ఆదర్శప్రాయమయినదని యితర జిల్లా పరిషత్తులు కూడ యిటువంటి కార్యక్రమాన్నే అమలుచేయాలన్నారు. కొన్ని కోట్ల రూపాయల వ్యయంతో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నాము. ఉదాహరణకు సుమారు 122 కోట్ల వ్యయముతో 110 చ. మైల్ బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ జలాశయమును నిర్మిస్తున్నాము. యీ జలాశయము నుంచి కొన్నిప్రాంతాలకే నీటిసరఫరా జరుగుతుంది. కనుక సర్వం సమృద్ధిగా నీటిసరఫరా జరగడానికి ముఖ్యముగా పల్నిడీభావులను మరియు విద్యుచ్ఛక్తి సరఫరా వ్యవసాయానికయి అందజేయాలన్నారు. యీ విషయంలోనే రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణగారితో కోరియున్నారు. ఏ ప్రాంతములో నయితే జలాశయాలకు నిర్మాణ అవకాశము లేదో ఏ ప్రాంతాలలో జలాశయాల ద్వారా నీటిసరఫరా లభింపదో అట్టి ప్రాంతాలకు ప్రధానముగా విద్యుత్ సరఫరా జరుగుటకు ప్రయత్నించవలయునని కోరియున్నారు. ఇందుకు వారు అనుగుణ్యమయిన వాతావరణాన్ని కల్పిస్తామని అనియున్నారు. ప్రస్తుతము జిల్లాపరిషత్తు భవనానికి శంకుస్థాపనచేశారు. యీ భవననిర్మాణానికి హెచ్చావు 8 లక్షలరూపాయలు ఖర్చుకాగలవని అన్నారు. ఇట్టి భవనములో బాధ్యతగల ప్రముఖులు కూర్చుని మంచి ఆలోచనలు చేస్తారని ఆయన అభిప్రాయపడినారు. జిల్లాల నుంచి ప్రతి చిన్న కార్యానికి కూడ కొన్ని రూపాయలు వ్యయము వరచుకొని నావద్దకు రావడం జరుగుతుంది. యీ పరిస్థితి నమసరించి ప్రజలనుజిల్లా స్థాయిలో అధికారులు ఆదరించుట లేదని నేను అనుమానపడుతున్నానని అన్నారు. అధికారులు, పేద ప్రజానీకము యెడల ఆదరాభిమానాలు చూపాలని హెచ్చరించారు.

నల్లగొండజిల్లా అభివృద్ధి కయి నిర్వహింపబడే ప్రతి కార్యక్రమానికి నేను సంపూర్ణ సహాయ సహకారాలను అందజేయగలనన్నారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య దేశములో దారిద్ర్యము, అవిద్య రూపు మాపటానికి యీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అమలుచేయటం జరిగింది. దేశ పునర్నిర్మాణానికి ప్రతివ్యక్తికూడ నిస్వార్థమయిన కృషిచేసినప్పుడే మనము సంపాదించిన స్వరాజ్యం స్వరాజ్యంగా మారుతుందన్నారు.

వాణిజ్య సామాగ్రి

మెసర్స్ కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మే 22

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటె 100 కిలో గ్రాములు	
పాలకుర్లు బియ్యం	58-00 60-00
గుజ్జులు ,,	59-00 68-00
నెం. 19 నెంబర్లు	60-00 62-00
దొడ్డు బియ్యం	54-50 55-50
గర్కలు	53-50 55-00
నానక

కృష్ణా మండల దివ్యజ్ఞాన మహాసభ

గుడివాడ, మే 22

దివ్యజ్ఞాన ప్రచారమునకై ఆంధ్ర ప్రదేశమందు, ఉత్తర సర్కారులని-రాయలసీమయని ప్రత్యేకముగా గల రెండుసంఘములను ఏకము జేసి, తెలుగు దివ్యజ్ఞాన ప్రచారసంఘముగా ఇటీవలనే రూపొందించిరి. నెల్లూరు పశ్చిమ గోదావరి గుంటూరు కృష్ణా జిల్లాలను కృష్ణా మండలముగాను, శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలను గోదావరి మండలముగాను, రాయలసీమయందు గల జిల్లాలను తుంగభద్రా మండలముగాను, దివ్యజ్ఞాన ప్రచార సౌలభ్యము నకై తెలుగు దివ్యజ్ఞాన ఫెడరేషనును విభాగము జేసిరి.

ఇందు 'కృష్ణా మండల దివ్యజ్ఞాన మహాసభ ఈనెల 16-17 తేదీలయందు గుడివాడ పట్టణమున పరవిద్యాశ్రమమందు జరిగినది; గుంటూరు వాస్తవ్యులు, వర్తక ప్రముఖులు గుడివాడ పుల్లారావు వి. ఏ. గారు అధ్యక్షత వహించిరి. మండలమందలి వివిధ దివ్యజ్ఞాన శాఖలనుండి పలువురు ప్రతినిధులు ఏతెంచిరి.

ఈ రెండు దినములును, 1. దివ్యజ్ఞానశాఖల పనిని తేజోవంతముగ చేయుటెట్లు, 2. దివ్యజ్ఞానమును జనసామాన్యమునందు ప్రచారము చేయుటెట్లు, 3. దివ్యజ్ఞాన ప్రచారమునకు గావలసిన సాధనసామగ్రి యేమి, 4. దివ్యజ్ఞాన సేవాసమితిని స్థాపించుట యొక్క అవశ్యకత-అను విషయము అనుగూర్చి గోష్ఠి ప్రసంగములను జరిపిరి; అందు శాకరపర్తి సత్యనారాయణ, పెయ్యేటి వెంకట్రావు, వెన్నెలగంటి వెంకట్రామయ్య, గొనుపూడి రాఘవులు, యద్దనపూడి శేషగిరిరావు, గుడివాడ పుల్లారావు, ఉద్దరాజు అచ్యుత రామరాజు, అయ్యంకి వెంకటరమణయ్య మొదలగువారు గోష్ఠిలో పాల్గొనిరి. ఈ దిగువ సరంజామాలను తయారుచేసి, దివ్యజ్ఞాన ప్రచారమును నిశితము చేయవలయునని తెల్పిరి.

1. దివ్యజ్ఞాన ప్రబోధక మునకయి ఇచ్చు ఉపన్యాసముల ధోరణు లను సంగ్రహములను తయారుచేయుట.

2. తలంపులప్రభావము-లోకముల వివరణము- లోకములఉనికి- గ్రహమాలల గీతలు- మొదలగు విషయములను కరతలామలకముగ చూపుటకయి తగువటములను తయారుచేసి, జిల్లాకొకసెట్టును సేకరించుట.

3 "పరమార్థ సాధనము అను గ్రంథమును వారు చౌకగా అందరికి అందుబాటు అగునట్లు చేయుట.

4 ఆధ్యాత్మిక విషయాల ప్రచారమునకై వివిధ విషయములను గూర్చి కరపత్రములను, చిన్న గ్రంథములను తయారు చేయుట.

5. చిన్నపిల్లలయందు దివ్యజ్ఞానమును ప్రబోధము చేయుటకై "రౌండు టేబిలు" సంస్థను, ఓరియంటలు పాఠశాలలను స్థాపించి, పరస్పరము ఉత్సాహమును కలుగజేయుటకై గోష్ఠులను బహుమతులను ఏర్పాటు చేయుట.

మొదట సాయంత్రమున శ్రీ వేనూరి శ్రీనివాస రావుగారు అన్యగ్రహములందు గల జీవములను గూర్చియు, ఎక్కరాల కృష్ణమాచార్యులుగారు భగవద్గీత నిత్యజీవిత విధానమునకు ఎట్లు ఉపయోగపడును అను విషయమును గూర్చియు ఉపన్యాసముల నిచ్చిరి. రెండవదినము సాయంత్రమున శ్రీ శాకరపర్తి సత్యనారాయణగారు జ్ఞానము.విజ్ఞానము-దివ్యజ్ఞానము అనువిషయమునుగూర్చి ఉపన్యాసమునిచ్చిరి.

ఈ సభయందు ఈ క్రింది తీర్మానములు చేయబడినవి:- 1. గుడివాడ పట్టణమునందు గల తుమ్మలపల్లి గోపాలకృష్ణమూర్తి ట్రస్టు భవనమందు కృష్ణా మండల దివ్యజ్ఞాన శాఖ కార్యాలయమును ఏర్పరచుటకు తీర్మానించడమైనది.

2. తుమ్మలపల్లి గోపాల కృష్ణమూర్తి దుర్గమ్మ ట్రస్టులయొక్క పరిపాలన నిమిత్తము ఈ క్రింది వారిని ఉపసంఘముగా ఏర్పరచడమైది:

1. ఉద్దరాజు అచ్యుతరామరాజు-భీమవరం, 2. శాకరపర్తి సత్యనారాయణ-తణుకు, 3. పెయ్యేటి వెంకటరావు-గుడివాడ, 4. వెన్నెలగంటి వెంకట్రామయ్య-గుడివాడ, 5. గడ్డమడుగు సీతారామాంజనేయులు-గుడివాడ, 6. అయ్యంకి వేంకట రమణయ్య-విజయవాడ, 7. తుమ్మలపల్లి జగన్నాథం. (దుర్గమ్మ ట్రస్టుతరపున.)

ఈ ఉపసంఘమునకు ఉద్దరాజు అచ్యుత రామరాజుగారు అధ్యక్షులుగా నుందురు.

3. ఈ కృష్ణా మండల దివ్యజ్ఞాన ప్రచారమును గూర్చి సంవత్సరమునకు రెండు పర్యాయములకు తక్కువ గాకుండాగోష్ఠులనేర్పాటుచేయవలెను

4. దివ్యజ్ఞాన సేవాదురంధరులును ఆ సేవయందు శాకలు తీసిన యోధులును అగు శ్రీ యం. సుబ్రహ్మణ్యంగారి అకాల మరణమునకు ఈ సభవారు చింతిల్లుచున్నారు.

5. దివ్యజ్ఞాన సత్యత్వమునకు ఇది వరకున్న చందాను ఎక్కువ చేయుట తగదనియు - పత్రిక కొరకు వేరే చందాను వసూలు చేయుట సాధ్యముగాదనియు, అందుచేత చందా హెచ్చును బలవంతముగా చేయుటవలన - దివ్యజ్ఞానోద్యమమే ఆంధ్ర ప్రాంతమున దెబ్బతినగలదనియు తీర్మానించిరి మరియు మన తెలుగు ఫెడరేషనును ప్రత్యేక సెక్షనుగా ఏర్పాటు చేయుటకు తగు చర్యలను చేయవలయుననియు. అట్లు చేయుటవలన మన పత్రికను స్వేచ్ఛగా నిర్వహించుటకు, ఫెడరేషను కార్యక్రమమును నిర్వహించుటకు తగిన ఆదాయ లభింపగలదనియు తీర్మానించిరి.

6. దివ్యజ్ఞాన సమాజ సిద్ధాంతమగు విశ్వమానవ సోదరత్వము ప్రజాసామాన్యమందు బాహుళ్యమున వ్యాప్తి జరుగుటకును, దివ్యజ్ఞాన సమాజ సభ్యులు ఇతర ప్రజలతో కలసి సేవా కార్యక్రమములను రూపొందించుటకును, నిత్యజీవితమున వివిధ రంగములందు ఆవిర్భావమగు సమస్యలకు సమాధానముల నన్వేషించుటయందు దివ్యజ్ఞాన బోధనలను సమన్వయ పరచుటకును- దివ్యజ్ఞాన సేవా సమ్మేళన శాఖలను మన లాడ్జి లన్నింటియందును స్థాపించుటకును- ఇందుకు వలయు సారస్వత నిర్మాణమునకు ప్రయత్నించుటకును తీర్మానించడమైనది.

శ్రీశైలం వారిపంపాడు పనులు

(మొదటిపేజి తరువాయి)

గత దశాబ్దిలో గోదావరిలో రెండు పర్యాయాలు పెద్ద వరదలు వచ్చాయి. వీని నాధారంగా గుల్జాతి కమిషన్ అధిక జలం లభించగలదని అది యితర రాష్ట్రాలకు కేటాయించాలని సూచించవచ్చు. అలా జరిగిన ఎడల భాగాల లోని రాష్ట్రాలకు వాటి హక్కుకు మించి నీరు లభిస్తుంది. దిగువ భాగములోయున్న ఆంధ్ర ప్రదేశ్‌కు కొద్ది నీరే లభించవచ్చు. అదికూడ లభించే అవకాశ లేదని రాష్ట్ర ప్రభుత్వము జాగ్రత్త పడాలని శ్రీ వావిలాల హెచ్చరించారు.

"కమిషన్ తేల్చు విషయాల వల్ల మైసూర్ మిక్కిలి నష్టపడుతుంది. అందుకే అది కమిషన్‌ను వ్యతిరేకించింది. 1951 జడంబడిక ప్రకారము కోయనా ప్రాజెక్టుకు 67.5 టి.ఎం.సి. అడుగుల నీరు కేటాయించబడియున్నది. కాని మహారాష్ట్ర ప్రభుత్వము 123 టి. ఎం. సి. అడుగులు కావాలని వాదిస్తున్నది. మైసూర్ తన కేటాయింపు నుండి కోయనా ప్రాజెక్టు అవసరాన్నంతా తీర్చాలని 1958 జూలై 30 న జరిగిన బొంబాయి-మైసూర్ అంతర్ రాష్ట్రీయ సమావేశములో అంగీకరింపబడింది" అని శ్రీ గోపాలకృష్ణయ్య తెలిపారు.

గోదావరి, కృష్ణా నదులను ఒక కాలువద్వారా కలుపు ప్రశ్నే యుండదు. ఈ ప్రతిపాదనను 1958లో ఖోస్లా కమిటీ పరిశీలించి పథకానికి కాలువలపై వెచ్చింపబడు రు.10కోట్లతో సహా మొత్తం రు. 15 కోట్లుఖర్చు అవుతుందని అంచనా వేసింది. ఈ అంచనలో యిప్పుడు 50 శాతమన్నా పెరుగుతుంది. వర్షాలు క్రమంగా లేనప్పుడు కృష్ణకన్నా గోదావరిలో స్వల్పజలమే ప్రవహిస్తుంది కనుక రెండునదులను కలుపుటవల్ల నష్టము సంభవిస్తుందని ఖోస్లా కమిటీ అభిప్రాయపడింది. 1890-1900లోగోదావరిలో 488 టి. ఎమ్. సి. అడుగుల నీరు ప్రవహించ కృష్ణలో. 777 టి. ఎమ్. సి. లు ప్రవహించిందని కమిటీ ఉదాహరించింది. రెండునదులు ఎచట కలుపబడాలోకూడ ఒక సమస్యే. ఈ కలుపుట పోచంపాడ్ ప్రాంతంనుండి జరిగితే కృష్ణానదిలోకి వదలుటకు అదనపునీరేయుండదు మరోచోటురామపాదసాగర్ ప్రాంతమే. కాని రాష్ట్రీ ప్రభుత్వం యిచట డాం నిర్మాణమునకు పూనుకుంది. డాంకు నీటిని వినియోగించుకొన్న తర్వాత కృష్ణాకు వదులుటకు నీరేయుండదు.వీటన్నిటిని బట్టిచూస్తే రెండునదులను కలుపుట సంభవంకాదని శ్రీ గోపాలకృష్ణయ్య చెప్పారు.

గుల్జాతి కమిషన్ బహిష్కార విషయములో భేదాభిప్రాయాలు కలిగియున్నందుకు శ్రీ వావిలాల దురదృష్టకరమన్నారు. నిజానికి కొన్ని విషయాలను సేకరించుటకు కమిషన్ యిచటికివచ్చింది. దానికిఅనధికారులతోను, అధికారములో నున్న రాజకీయజ్ఞులతో పనియేలేకుండెను. కమిషను మంత్రులను కలిసిన అది సుహృద్భావంతో వేరాని మరెందుకూ కాదని ఆయన చెప్పారు.

నగర వార్తలు

అమీర్ పేటలో రు. 1600 చోరీ

మే 19 న రాత్రిపేళ అమీర్ పేటలోని అన్వరొద్దీన్ అను నాతని గృహములో యెవరో అపరిచిత వ్యక్తులు దొంగతనము చేశారు. కిటికీ చువ్వలను వంచి ఆ దొంగలు గృహములో ప్రవేశించి దాదాపు రు 16.0 విలువగల వెండి, బంగారు నగలను తస్కరించారని తెలిసింది. పోలీసు పరిశోధనలు సాగించుచున్నది.

జూదగృహంపై పోలీసుదాడి

లింగంపల్లి బాగ్ ప్రాంతములోని ఒక జూదగృహముపై శనివారము నాడు జరిగిన పోలీసు దాడిలో నలుగురు అరెస్టు అయినారు. అరెస్టు అయిన వారిలో ఒక పోలీసు కానిస్టేబుల్ కూడా వున్నాడని తెలుస్తున్నది నిర్బంధించబడ్డ వారంతా బెయిల్ మీద విడుదలైనారు. ఈ దాడిలో రూ. 13లు నగదు చీట్లు పేకలు తదితర జూదపు సామగ్రి పోలీసుల వశమయ్యాయి. గత 15 రోజుల నాడు క్లబ్బులపై సాగిన పోలీసు దాడులలో అరెస్టు అయిన వారిలో పోలీసుశాఖకు చెందిన ఇద్దరు ఉద్యోగులున్నారు.

దుకాణాల ఉద్యోగులకు జీతంతో సెలవు

హైద్రాబాద్ దుకాణాలు, వ్యాపారసంస్థల చట్టంక్రింద మే 26వ తేదీ బక్రీద్ సందర్భంగా దుకాణాలు, వ్యాపారసంస్థలలో పనిచేసే ఉద్యోగులకు జీతంతో సెలవు ప్రకటించబడింది ఆరోజు వాళ్ళ ఉద్యోగులందరికీ జీతంతో సెలవు మంజూరుచేయవలసిందిగా దుకాణాలు, వ్యాపారసంస్థల యజమానులకు విజ్ఞప్తి చేయడమయింది. ఆవిధంగా చేయనియెడల చట్టవ్యతిరేక నేరానికి తగిన చర్య తీసుకోవటం జరుగుతుంది.

వేమనాంధ్ర భాషానిలయంలో టాగూర్ చిత్రం ప్రదర్శన

రవీంద్రనాథటాగూర్ శతజయంత్యుత్సవ సందర్భంలో నేడు సాయంత్రం వేమనాంధ్ర భాషానిలయంలో రవీంద్రుని జీవిత చరిత్రకు సంబంధించిన డాక్యుమెంటరీ చిత్రం భారత సమాచారశాఖకు చెందిన ఫిలింస్ డివిజన్‌చే ప్రదర్శింపబడినది దీనితోపాటు బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ భారతదేశ పర్యటనకు చెందిన డాక్యుమెంటరీ ఫిలిం కూడా చూపబడినది.

ఈ ఫిలిం ప్రదర్శనలకు ముందు గ్రంథాలయ కార్యదర్శి శ్రీ కొమ్మవరపు సుబ్బారావు ఆహూతులకు స్వాగతం చెబుతూ రవీంద్రుని జీవిత చరిత్రను సంక్షిప్తంగా వివరించారు. ఈచిత్రప్రదర్శనాన్ని నిర్వహించిన పంచవర్షప్రణాళిక ప్రాంతీయప్రచార కార్యాలయం అధికారుల్ని ఆయన అభినందించారు.

ఈ ఫిలిం ప్రదర్శనాలను షుమారు 8వందలమందికిపైగా స్త్రీలు, పురుషులు బాలలు తిలకించారు.

ప్రపంచశాంతికి సంపూర్ణ నిరాయుధీకరణ

ఆవశ్యకమని కేంద్ర రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ వివరణ

బొంబాయి, మే 22

పరిపూర్ణ నిరాయుధీకరణే ప్రపంచానికి శాశ్వతశాంతిని ప్రసాదింపగలదని భారత రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ పేర్కొన్నారు. ముమ్బాయిలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ భారతదేశం సంపూర్ణనిరాయుధీకరణను ఎందుకు కోరుతున్నదో వివరించారువీరు. తటస్థ విధానం సహజీవనం యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు.

ఆయుధాలద్వారా అధికార ప్రాబల్యాన్ని సంపాదించుకొనేపాతకాలపు విధానం ఇప్పుడు పనికిరాదని అణుయుగంలో ఎంతటిపెద్ద రాజ్యాలనయినా క్షణకాలంలో ధ్వంసం చేయగల ఆయుధాలుకలవని కావున ఈ రోజులలో యుద్ధాలు సర్వ విధ్వంసనకరముగా పరిణమిస్తున్నాయని అన్నారు కృష్ణమీనన్.

అందువల్లనే భారతదేశం సంపూర్ణ నిరాయుధీకరణను కోరుతున్నదని ప్రపంచశాంతి సుస్థిరతలకు ఇది అవశ్యకమని వీరు తెలిపారు.

అక్రమ తూకాల స్వాధీనం

వివిధ ప్రాంతాల్లోదుకాణాలపై అధికారుల దాడి

హైదరాబాద్, మే 22

హైదరాబాద్ నగరంలోని 1,2 సర్కిళ్ళకు చెందిన కొలతలు, తూనికల శాఖ ఇన్స్పెక్టర్లు మే 6, 10 తేదీల్లో దుకాణాలపై దాడిజరిపి అఫజల్‌గంజ్, అక్బర్జాబజార్, ఉస్మాన్ షాహి, పురానాహవేలి, దారుష్షఫా, చాదర్ఘాట్, పురానా మలక్‌పేట, మలక్‌పేట ప్రభుత్వ కాలనీ, గడ్డి అన్నారం, శంకర్‌షేర్ బజార్, సైదాబాద్, రెయిన్‌బజార్‌లలోని వ్యాపారస్తులనుండి 465 అక్రమ తూకాలను స్వాధీన పరుచుకున్నారు. నగరంలో ఇంకా పాత తూకాల వాడకం

మొత్తజ్జాజాహిమార్కెట్, బేగంబజార్ తదితర ప్రాంతాలలోని వ్యాపారులు యింకా పాత తూకాలనే వాడుచున్నారని తెలిసింది అందుకు కారణము తూకాలు, కొలమానాలశాఖ నూతన తూకాలను లభింపజేయక పోవుటేనట.

అచ్చంపేట పంచాయతీ సమితి సమావేశం

మహబూబ్‌నగర్, మే22

ఈనెల 15 న జరిగిన అచ్చంపేట పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం లో సమితి అధ్యక్షులు శ్రీ వి. దామోదరరెడ్డి చేసిన ప్రసంగంలో సమాజాభివృద్ధి పథకాలు అమలు ద్వారా ప్రజాశక్తిని వస్తు సమీకరించి వానిద్వారా దేశంలోని గ్రామీణుల ఆర్థిక, సాంఘిక సంక్షేమాన్ని సాధించుటకు కృషి జరుగుచున్నదన్నారు. ఈకృషి రూపంలో సాగే కార్యక్రమాలు ప్రయోజనమాలని ఆయన పేర్కొన్నారు. ప్రయోజనమాలుగా రూపొందించబడ్డ యీ సమగ్ర కార్యక్రమాల నిర్వహణలో సమితిసభ్యులు, గ్రామీణులు పాల్గొని గ్రామాల ప్రగతికి దోహదంచేయాలని శ్రీ దామోదరరెడ్డి సలహాయిచ్చారు.

గ్రామాలు సర్వతోముఖంగా ప్రగతి పథంలో పురోగమింప చేయాలనే సంకల్పంతో సమాజాభివృద్ధి పథకాలు రూపొందించబడ్డాయని ఆయన చెప్పారు. సమావేశంలో బ్లాక్‌కు చెందిన తృతీయ పంచవర్ష ప్రణాళికను పంచాయతీ సమితి సభ్యులు ఆమోదించి మహిళా, సాంఘిక సంక్షేమములకు సంబంధించిన కార్యక్రమంపై చర్చలు జరిపారు. తర్వాత వారు శ్రీమతి సుభద్రమ్మ సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ తీర్మానరి చేశారు.

కాంగ్రెసు మహిళా కార్యకర్తలు, ఎం. పిలు. ఎం ఎల్. సిలు, ఎం. ఎల్. ఏలు, కార్పొరేటర్ల సమావేశం జూన్ 4 న ఉదయం 11 గంటలకు గాంధీభవన్‌లో ఏర్పాటైంది జూన్ 19 నుండి 21 వరకు భువనగిరిలో జరిగే రాష్ట్ర రాజకీయ మహాసభల్లో ప్రదేశ్ మహిళా సమావేశం జరిపే విషయం చర్చించబడుతుంది.

సుల్తాన్‌బజారు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో యీనెల 28 వ తేదీ సాయంత్రం ఫరూఖీ ఆజంసభ ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావు అధ్యక్షతన జరుగుతుంది గాంధీ వైద్యకళాశాల మాజీ ప్రధాన అధ్యాపకులు డా॥ సుబ్బారెడ్డి, పండిత రాఘవాచారి తెలుగులో ప్రసంగిస్తారు.

కొత్తరకంధెర్మామీటర్

మాస్కో, మే 22

ఈ థెర్మామీటరు కొన శరీరానికి తగలగానే, లోపలవుండే ముల్లు శరీర ఉష్ణోగ్రతను వెంటనే చూపేలా క్రొత్త రకము థెర్మామీటరు కనుగొనబడింది. దీని కొనతో ఈగ కంటి ఉష్ణోగ్రతను కూడా కొలవవచ్చును. దీనిని జీవశాస్త్రపరిశోధనలకూ మానవ శరీరాంతర్గత అవయవాల పరిశీలనలకూ వుపయోగించవచ్చును.

లియోనిన్ స్టెరిన్ అనే శాస్త్రవేత్త యీసెమికండక్టర్ థెర్మామీటర్‌నుడిజైన్ చేశారు.

(2 వ పేజి తరువాయి)

బడి యుండినది. ఇక్కడి డాక్టరూ, లేడీడాక్టర్లలో ఎవరో ఒకరు చౌన్ డిస్పెన్సరీలో మాత్రయొకరు పెద్ద ఆసుపత్రిలో పనిచేస్తుండేవారు. ఇటీవల కొన్ని మాసముల నుండి నిష్కారణముగా చౌన్ డిస్పెన్సరీ మూసివేయబడినది. కొన్ని నెలలనుండి ఒక్క లేడీ డాక్టరు తప్ప మగ డాక్టరు లేనేలేదు. మా విలేఖరి విచారించగా ప్రభుత్వ హాస్పిటాలు కాంపౌండరు, చౌన్ డిస్పెన్సరీకి ఉదయమూ సాయంత్రమూ రోజూ రెండు వందలవరకు రోగుల సంఖ్య వుంటుంది అన్నారు. చౌన్ డిస్పెన్సరీ మూయడంతో గుర్రపుబండ్ల వాళ్ళకు గిరాకీఆకాశమంటుతున్నది. నగరములోని ప్రైవేటు డాక్టర్లు పోసిందేఅమృతమూ పట్టిందే బంగారమవుచున్నది. చౌన్ డిస్పెన్సరీఆవశ్యకత గురించి ప్రభుత్వానికి, మంత్రులవరకూ మెరపెట్టుకొనడం కూడా జరిగినట్లు తెలుస్తున్నది.

గద్వాలలోని న్యాయవాదుల ఖానూన్ విజ్ఞాపం పైరవీకారులయుక్తులముందు పనికిరాకుండా పరాజయమగుచున్నవి. పీసీకితోడు స్థానిక మున్సిఫ్‌గారు లేకపోవడము, కొత్త మున్సిఫ్ రాకపోవడం వకీళ్ళకు మరీ అయోమయమై పోయినది.

గద్వాలలో యీనాడు అంకెల సేకరణ కనుక చేస్తే నూటికి అయిదుగురు పైరవీకారులు తేలుతారు. చదువుకొన్నవారూ చదువురాని పైరవీకారులూకలరు "భగ్నా కృషిర్భాగవతా భవంతు" (యే పనిలోనూ పురియొక్కనివాడు భాగవతోత్తముడు అవుతాడు) అన్న ప్రాచీన నామెత యీనాడు పనికిరాకుండా పోయినది. యెందుకూ పనికిరానివాడు రాజకీయ పైరవీకారు అవుతాడని యీనాడు సామెతను మార్చవలసి వచ్చింది. ప్రతి ప్రభుత్వశాఖలోనూ అధికారులు నామమాత్రపు సంతకందారులే అయినారు కాని కేసుల తీర్మానపు అంశములన్నీ యీపైరవీకార్లు చెప్పినట్లే వ్రాయించబడుచున్నవి. ఆఫీసులు లాంఛనప్రాయంగా చూపుడాకరంగా మాత్రమే తెరచివుంచబడి అధికారులు పైరవీకారుల దాస్యం చేస్తున్నారు.

ప్రభుత్వ శాఖలలో అవకాశమందు కొన్న యీ అమానుషపు అన్యాయాలు అరికట్టబడి అధికారులుబాధ్యతతో తమ విధులను నెరవేర్చునట్లు చేయాలంటే, పైఅధికారులకు ప్రజలు యేవైనా యిక్కడి పరిస్థితులు తెలుపుకొన్నపుడు వెంటనే విచారణ సల్పడమూ దరఖాస్తుదారులనూ కూడా విచారణ సమయంలో హాజరు పరచి విచారణ చేయడమూ జరగాలని స్థానిక ప్రముఖులు అంటున్నారు.

కాచార్ జిల్లాలో తీవ్రాందోళన

పికెటింగ్, మృతుల చితాభస్మపు ఊరేగింపులు

సిల్చార్, మే 22

కాచార్ సంగ్రామ పరిషత్తువారు రెండురోజుల విరామానంతరం నేడు తిరిగి భారీయెత్తున పికెటింగ్ ప్రారంభించడంతో కరీంగంజ్, హైలకండి, తదితర సబ్ డివిజన్ కేంద్రాల్లో ప్రభుత్వకార్యాలయాలందు పనిపూర్తి సాగలేదు.

పికెటింగ్ చేసినందుకుగాని, 144 సెక్షన్ ఉల్లంఘించినందుకుగాని ఎవ్వరూ అరెస్టు చేయబడలేదు.

అస్సాంలో అధికార భాషగా బెంగాలీని గుర్తించాలంటూ 19వతేదీన ప్రదర్శనలు జరగడం వారిపై పోలీసులు కాల్పులుజరుపడం పాఠకులెరిగినదే. అప్పుడు విధించిన కర్ఫ్యూ నేడు సడలించబడింది.

పరిస్థితి ఉద్రిక్తంగానే ఉందని అధికారవర్గాలు తెలిపాయి సిల్చార్‌లో సాయుధసైనికులు గస్తీ తిరుగుతున్నారు.

తంతి తపాలా కార్యాలయం వద్ద పికెటింగ్ జరుగలేదు మున్సిపల్ కార్యాలయంవద్ద పికెటింగ్ లేకపోయినా ఎవ్వరూ హాజరుకాలేదు.

పోలీసు, సైనిక జులుంవల్ల జిల్లా అంతటా యేర్పడిన ఆందోళనకర పరిస్థితి దృష్ట్యా కటిగోరో నియోజకవర్గం నుండి జరుగవలసిఉన్న ఉపఎన్నికకు కాంగ్రెసు అభ్యర్థిని నిలుపరాదని సిల్చార్ జిల్లాకాంగ్రెస్ కమిటి కార్యవర్గం నేడు నిర్ణయించింది మే 1వతారీఖు కాల్పులను నిరసిస్తూ మృతుల కుటుంబాలకు తగినంతగా నష్టపరిహారం యివ్వాలనీ సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే కాల్పుల విచారణ జరిపించాలనీ యీకార్యవర్గం నేటి అత్యవసర సమావేశంలో తీర్మానించింది.

కాచార్ జిల్లానుచెందిన ఎం పిలు ఎం ఎల్ ఏలు అనుసరించాల్సిన విధానాన్ని నిర్ణయించేందుకై మే24న జిల్లాలోని 8 డి.సి.సి ల కార్యవర్గాల సంయుక్త సమావేశం యేర్పాటైంది.

అయితే సంగ్రామ పరిషత్తు ప్రారంభించిన ఉద్యమంలో పాల్గొనవద్దని సిల్చార్, కరీంగంజ్, హైలకండి డి సి సి. లలోని కాంగ్రెసు వారిని కోరుతూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవరెడ్డి డి. సి. సి. ల అధ్యక్షులకు తంతిపంపారు.

మే 19న ఆసుపత్రిలో చేర్చబడిన 77 మందిలో 55 మందికి బులెట్ గాయాలు ఉన్నట్లు ఆసుపత్రిలో విచారించగా వెల్లడైంది.

సంగ్రామ పరిషత్తు ప్రతినిధి ఒకరు యీ వేళ విమానంలో పోలీసు కాల్పుల్లో మరణించిన వారి చితాభస్మాన్ని కలకత్తా చేర్చారు. ఆచితాభస్మం 24న ఊరేగించబడిహుగ్లీనదిలో నిమజ్జీకరించ బడుతుంది.

కరీంగంజ్‌లో యీ వేళ జరిగిన చితాభస్మపు ఊరేగింపులో 20 వేల మంది మౌనముగా పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రి నిరసన

ఈ వేళ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ కేంద్ర హోం మంత్రి శ్రీలాల్ బహద్దర్ శాస్త్రి కాచార్ సంగ్రామ పరిషత్తువారు తొక్కుతున్న మార్గాన్ని నిరసించారు ప్రజాస్వామ్య దేశంలో కోర్కెను సాధించుకోడానికి ఊరేగింపులు, చట్టోల్లంఘనలు, హింసా పూర్వకచర్యలు మార్గాలుకావని శ్రీశాస్త్రి అన్నారు. ఇటువంటి పనుల్ని ఏ ప్రభుత్వమూ సహించలేదంటూ ఆయన అస్సాం ప్రజలపట్ల సానుభూతి వెల్లడించారు. ప్రాంతము, భాష పేరుతో విద్వేషాల్ని పెంచరాదనికి ఆయన ఉద్బోధిస్తూ ప్రభుత్వం ఏదైనా కోర్కెను తీర్చజాలని పరిస్థితుల్లో ప్రద్వేషకారులు పోలీసు కాల్పుల వరకూ పరిస్థితుల్ని తీవ్రతరం చేయరాదన్నారు.

దక్షిణ కొరియాలో 25 వేలమంది అరెస్టు

సియోల్, మే 22

దక్షిణకొరియాలో గతరాత్రివరకు 2014మంది కమ్యూనిస్టు అనుకూలురను సైనికప్రభుత్వం అరెస్టుచేసినట్లు యీఉదయం అధికారప్రకటన వెల్లడింది.

అరెస్టయినవారిలో 620 మంది వివిధ సోషలిస్టుపార్టీల సభ్యులు; 543గురుప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు; 258గురు రామపజాలవారు; 70 మంది యూనివర్సిటీ విద్యార్థులు.

వీరుశాక ప్రమాదకారులనే అనుమానంపై మరో 28 వేల మందిని కూడా సైనిక ప్రభుత్వం అరెస్టు చేసింది.

దక్షిణ కొరియాలో అన్ని రాజకీయ పక్షాలూ, సాంఘిక సంస్థలూ రద్దుచేస్తూ కూడా సైనిక ప్రభుత్వం ఆదేశం ప్రకటించింది.

శ్రీ కృష్ణమీనన్ ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, మే 22

జెనీవానుండి స్వదేశానికి తిరిగి వచ్చిన కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ బొంబాయిలో రెండు దినాలు గడిపి నేడు ఢిల్లీ చేరారు.

(మొదటిపేజి తరువాయి)

లావోస్‌కు అన్ని విధాలా సాయపడగల అర్హతగల సంస్థ ఐక్య రాజ్యసమితియే అని ప్రకటించింది. ఈతీర్మానపుతులు జెనీవాలోఇప్పుడు సమావేశమౌతున్న 14 రాజ్యాలకు సమితిసభ్య రాజ్యాలకూ పంపబడుతాయట

లావోస్ ప్రజల ప్రతినిధివర్గంగా బోనోంప్రభుత్వ ప్రతినిధివర్గాన్ని జెనీవా సమావేశం అంగీకరించాలని కూడా లావోస్ అసెంబ్లీతీర్మానంలో పేర్కొనబడింది అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్, లావోస్‌లోని మూడు వర్గాల ప్రతినిధుల కమిటీల అధ్వర్యాన యుద్ధవిరమణ సరిగా అమలు జరుగాలని జెనీవాసభ కోరాలని కూడా లావోస్ అసెంబ్లీ అభిప్రాయం వెల్లడించింది.

సెంట్రల్ రైల్వే

ప్రకటన

బొంబాయి వి టి. నుండి కొచ్చిన్‌హార్బర్ టర్మినస్ మధ్య నడచే ప్రత్యేక రైళ్ళు బొంబాయి వి. టి. నుండి 1961 మే 29 ఉదయం 10-05 గం॥ కొచ్చిన్ హార్బర్ నుండి తిరిగివచ్చే ప్రత్యేక రైళ్ళు 1961 మే 8. తేది సా॥ 19-15 లకు నడువవలసిన రైళ్ళు ఇప్పుడు నడువవని ప్రయాణీకులకు తెలుపనైనది

26-5-1961 (శుక్రవారము) నుండి గొప్ప విడుదల

ఇంతవరకు ఏ చిత్రములోను చూచి, విని యుండనటువంటి రాజేంద్రకుమార్ నటనా చాతుర్యము యీ చిత్రములో మీరు చూడవలెను.

అంతేగాదు కుమారి వైజయంతిమాల యొక్క నృత్యములు ఒక ప్రత్యేక ఆకర్షణ. మరియు మిమ్ములను మైమరపించు శంకర్ జైకిషన్ ల యొక్క సంగీతము, గుండెల్ల నదిరించు నేపథ్యసంగీతము ఇందులో ప్రత్యేకతవేరే చెప్పనేల. ఈ చిత్రం చూస్తున్నంతసేపు మిమ్ములను మీరే మరచిపోవుట యనుటలో అతిశయోక్తికాదేమో

ఫిల్మ్ యు గ్స్:

ఆస్ కా పంచి

సంగీతం: శంకర్ జైకిషన్.

తా: రాజేంద్రకుమార్, వైజయంతిమాల, రాజ్ మెహర, నజీర్ హుస్సేన్, లీలాచిట్నీస్, సుందర్, పామిందర్ (నూతన స్టార్).

అశోక్ హైదరాబాద్. లిబర్టీ బషీర్ బాగ్. మనోహర్ సికింద్రాబాద్.

లిబర్టీలో శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

అశోక్ మరియు మనోహర్ లో 3 ఆటలు: 3-30, 6 30, 9-30.

లిబర్టీలో సోమవారము నుండి ప్రతిరోజు మ్యాటినీ.

ఆటల సమయములలో హెచ్చుతగ్గులకు అడ్వాన్సుబుకింగ్.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

మే 26 శుక్రవారం బక్రీద్ పండుగకు బ్రహ్మాండమైన విడుదల

ప్రఖ్యాత నటవర్గముతో వెండి తెరపైకి తేబడుచున్న అత్యుత్తమ కథావస్తువు.

వీనస్ పిక్చర్స్:

నజ్రాన

తా: రాజ్‌కపూర్, వైజయంతిమాల, ఉషాకిరన్, అగ.

కథ & దర్శకత్వం: శ్రీ ధర్. సంగీతం: రవి. నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి.

జమ్‌రుద్ మహల్- హైద్రాబాద్ (పూర్తి ఏర్‌కండిషన్డ్)

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: ఉ॥ 11-0, 2-30, 6-0 మరియు 9-45.

—మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.

అజంతా- సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-0 మరియు 9-45.

జమ్‌రుద్‌లో సా॥ 4-0 నుండి 6-0 గం॥ మధ్య అడ్వాన్సు బుకింగ్ తెరువబడును. త్వరపడి వెంటనే మీ సిట్లు బుక్ చేసుకోండి.

ప్రేక్షకులు ఎదురుచూచుచున్న మహత్తర పౌరా